జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 10, డిసెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## కృష్ణయ్యకు సభ్యత్వ కార్డు, రాజ్యసభ సీటు

- బి ఫాం అందజేత
- ఆర్ కృష్ణయ్యకు ఘనస్వాగతం



విజయవాడ,మహానాడు: రాజ్యసభ ఉపఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన ఆర్.కృష్ణయ్య విజయవాడ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నాయకత్వంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, ముని సుబ్రహ్మణ్యం ఇతర నాయకులు ఆహ్వానం పలికారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్ జీతో సమావేశమయ్యారు. ఆన్‌లైన్‌లో పార్టీ సభ్యత్వం స్వీకరించిన కృష్ణయ్యకు పార్టీ సభ్యత్వ రశీదు పత్రాన్ని మధుకర్ జీ అందజేశారు. రేపు పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషను దాఖలు చేయనున్న కృష్ణయ్యతో అందుకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయించారు. మిగతా.. 2లో

# కూటమిపై వైసీపీ 'కోవర్టు' కుట్ర!

- కీలకనేతలను కూటమిలో ప్రవేశపెడుతున్న జగన్
- సీమ తరహా కోవర్టు ఆపరేషన్
- టీడీపీలో సాధ్యం కాకపోతే జనసేనలోకి
- జనసేనలో కుద రకపోతే టీడీపీలోకి
- జాబితా ప్రకారమే జంపింగులు
- పరిశ్రమలు, మైనింగ్, శాండ్, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల వలసల వెనుక భారీ వ్యూహం
- టీడీపీ-జనసేనలోకి వైసీపీ నేతల చేరిక వెనుక భారీ స్కెచ్?
- ఇంకా వైసీపీ నేతలు ఎందుకంటున్న కూటమి నేతలు
- ఉన్నవారికే న్యాయం చేయలేకపోతే వలసనేతలెందుకు?
- వచ్చేవారంతా ఎన్నికల ముందు వైసీపీకే వెళతారన్న వాదన

(మార్తి సుబ్రహ్మణ్యం)



మహానాడు ఫోకస్

కూటమిలో చిచ్చు పెట్టేందుకు వైసీపీ అధినేత జగన్ భారీ స్కెచ్ వేశారా? అందులో భాగంగా బడా నేతలు, వ్యాపారాలతో సంబంధం ఉన్న నేతలను కూటమిలో ప్రవేశపెట్టే, కోవర్టు ఆపరేషన్ కుట్రకు జగన్ తెరలేపారా? కూటమిలో చేరిన నాయకుల ద్వారా అందే సమాచారం ప్రకారం, భవిష్యత్తు వ్యూహం అమలుచేయనున్నారా? జగన్ హయాంలో పదవులు పొందిన నేతలు, కూటమి వైపు క్యూ కట్టడం వెనుక అసలు ఆంతర్యం ఇదేనా? వైసీపీ వర్గాల్లో జరుగుతున్న హాట్ టాపిక్ ఇది.

జమిలి ఎన్నికలు రాబోతున్నాయి.. మళ్లీ మాదే అధికారం. మా కార్యకర్తలను వేధించే అధికారులను గుర్తుపెట్టుకుంటాం. కూటమి అధికారం శాశ్వతం అనుకోవద్దని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. ఇటీవలి కాలంలో అత్యంత ఆత్మవిశ్వాసంతో చేస్తున్న ప్రకటనల వెనుక, ధీమా ఏమిటని కూటమి నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 11 సీట్లకు పరిమితమైనప్పటికీ.. మళ్లీ అధికారంలోకి వస్తానన్న జగన్ ఆత్మవిశ్వాసంపై, కూటమిలో విస్మయం వ్యక్తమవుతోంది.

త్వరలో జనంలోకి రానున్న జగన్ తన పార్లమెంటు జిల్లా పర్యటన సందర్భంలో, కూటమి ఇచ్చిన హామీలను గుర్తు చేసి.. అవి అమలయ్యాయా? లేవా? అన్న సమాధానాలను జనం తోనే చెప్పించేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా అమ్మఒడి, ఫీజు రీఇంబర్స్‌మెంట్ అంశాలనే ప్రముఖంగా ప్రస్తావించడటంతో పాటు.. ఈ ఆరునెలలలో తాను అధికారంలో ఉండి ఉంటే, లబ్ధిదారుల అకౌంట్లకు ఎంత నగదు బదిలీ అయ్యేదన్న లెక్కలను వివరించనున్నారు. ఆ మేరకు ఆయన పర్యటనకు పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు.

అయితే జగన్ పార్లమెంటు జిల్లాల పర్యటనలు పూర్తయ్యేలోపు.. తన పార్టీకి చెందిన ప్రముఖులను.. కూటమిలో చేర్పించే బ్రహ్మాండమైన కోవర్టు ఆపరేషన్‌కు, జగన్ తెరలేపినట్లు పార్టీ వర్గాల సమాచారం. తానంటే అమితంగా ప్రేమించిన వారు, విపక్షంలో ఉన్న టీడీపీని దారుణంగా తిట్టిపోసిన ప్రముఖలను టీడీపీ,జనసేనలో చేర్పించే ఎత్తుగడకు తెరలేపారు. వీరిని కూటమి పార్టీలో ప్రవేశపెట్టడం ద్వారా, అధికారపార్టీ ఎత్తుగడ తెలుసుకునే కోవర్టు కథకు తెర లేపారు.

ప్రధానంగా మైనింగ్, శాండ్, రియల్ ఎస్టేట్, సెటిల్‌మెంట్లు, రేషన్ దందా ద్వారా ఆదాయం పొందే వారిని కూటమి పార్టీల్లో ప్రవేశపెట్టాలన్న జగన్ ప్లాన్.. ఇప్పటివరకూ కొంత మేరకు మాత్రమే ఫలించింది. అయితే తన జిల్లాల పర్యటనలు పూర్తయ్యే లోపు, పూర్తిస్థాయిలో నేతలను కూటమిలో చేర్పించాలన్నది అసలు లక్ష్యమని, వైసీపీ కీలక నేత ఒకరు వెల్లడించారు.

కూటమి పార్టీల్లో చేరిన తర్వాత ఆయా నాయకులు స్థానికంగా బలపడటం, ఆ తర్వాత సొంత వర్గం ఏర్పాటుచేసుకుని.. కుమ్ములాట రాజకీయాలతో, కూటమి పరువును రోడ్డెక్కించడం ద్వారా, అధికార పార్టీని ప్రజల దృష్టిలో పలచన చేయడ ం, ఆ తర్వాత వారంతా తిరిగి ఎన్నికల ముందు.. వైసీపీలోకి వెనక్కి వచ్చేయడమే జగన్ వ్యూహబృందం అసలు లక్ష్యమంటున్నారు.

అంటే జగన్ కూటమిపై కోవర్టు ప్రయోగంలో, రాయలసీమ ఫ్యాక్షన్ విధానం అనుసరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఆరకంగా కూటమిలో వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లను చేర్పించే వ్యూహం ఖరారయిందని వైసీపీ సీనియర్ నేత ఒకరు పేర్కొన్నారు.


'మేం అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన వారు కూటమి పార్టీలో చేరుతున్నారంటే, ఇదేం చిన్న విషయం అనుకోకండి. టీడీపీ-జనసేన విపక్షంలో ఉన్నప్పుడు బాబు-పవన్-లోకేష్‌ను తిట్టిన తిట్టు తిట్టని వారు మాత్రమే, కూటమి పార్టీలో ఎందుకు చేరుతున్నారో మీరే విశ్లేషించుకోండి. పోనీ వారంతా జగన్‌కు వ్యతిరేకులా అంటే కాదు. జగనంటే ప్రాణం పెట్టేవారు. మరి అలాంటి వారు పార్టీని వీడుతున్నారంటే దానికి కారణం తెలుసుకోండి. వీర ంతా కూటమిలో చేరేముందు జగన్‌ను మినహాయించి విజయసాయరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిపై విమర్శలకే పరిమితం అవుతున్నారంటే, మీకు ఇంకా అర్థం కా పోవడమే ఆశ్చర్యంగా ఉంద'ని ఓ మాజీమంత్రి వ్యాఖ్యానించడం ఆసక్తికరం.

'మా పార్టీవాళ్లను చేర్చుకోవడం ద్వారా మమ్మల్ని బలహీనం చేయాలని, పార్టీని నిర్వీర్యం చేయాలన్న కూటమి నేతల కోరికనే మాకు బలం. అసలు ఒక పార్టీలోని నేతలను చేర్చుకోవడం ద్వారా దానిని నిర్వీర్యం చేయడం ఎక్కడైనా సాధ్యమా? టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 23 మంది మా పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంది. మిగతా.. 2లో

### విశాఖ పోర్టులో 483 మెట్రిక్ టన్నుల

# రేషన్ బియ్యం సీజ్

- మూడేళ్లల్లో రూ.12వేల కోట్లు పీడీయస్ బియ్యం ఎగుమతి చేశారు
- రేషన్ మాఫియా పై ఉక్కుపాదం
- బియ్యం అక్రమ రవాణా ప్రక్షాళనలో భాగంగా అధికార యంత్రాంగం మీడియాతో కలిసి పనిచేస్తాం
- మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీల్లో అక్రమాలు వెలుగులోకి



విశాఖపట్నం,మహానాడు: ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉక్కుపాదం మోపామని రాష్ట్ర ఆహార మరియు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

సోమవారంనాడు ఆయన విశాఖ పోర్టును ఆకస్మిక తనిఖీ చేశారు. బియ్యం స్మగ్లింగ్‌కు గేట్ వే గా వైజాగ్ పోర్ట్ మారిందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మంత్రి మనోహర్ అకస్మిక తనిఖీల్లో అక్రమ రవాణా పెద్ద ఎత్తున బయటపడింది.

కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం ప్రత్యేక బృందాలు సీజ్ చేసినట్లు మంత్రి మీడియాతో మాట్లాడుతూ, తెలిపారు. కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో మిగతా.. 2లో

# రాజ్యసభకు బీద, సాన, కృష్ణయ్య

- ఖరారు చేసిన సీఎం చంద్రబాబునాయుడు
- పవన్ అన్న నాగబాబుకు మంత్రి పదవి
- బీజేపీలో చేరిన కృష్ణయ్యకు బీఫారంతోపాటు పార్టీ సభ్యత్వం
- ఉత్కంఠకు తెరవేసిన కూటమి
- హైదరాబాద్‌లో కసరత్తు చేసిన బాబు, లోకేష్
- సాన అభ్యర్థిత్వంపై టీడీపీలో అసంతృప్తి
- ఆయన ఎవరంటూ సోషల్‌మీడియా సైనికుల ప్రశ్నల వర్షం
- అయినా పట్టించుకోని బాబు,లోకేష్
- తమ నిర్ణయానికే కట్టుబడిన వైనం
- ఇకపై ఇదే విధానం అమలుచేసే అవకాశం
- బీద, సాన, కృష్ణయ్య పేర్ల ఖరారుపై నిజమైన 'మహానాడు' జోస్యం
- అందరికంటే ముందే చెప్పిన 'మహానాడు'
- 'రాజ్యసభ అభ్యర్థులు ఖరారు' శీర్షికతో గత నెల3వన మహానాడు కథనం

(మార్తి సుబ్రహ్మణ్యం)


మహానాడు
30 Nov 2024 - Page 1
రాజ్యసభ అభ్యర్థులు ఖరారు?

అనుకున్నదే అయింది. పెద్దల సభకు కూటమి ఎవరి ఒత్తిళ్లు, నిరసనలు, అభ్యంతరాలు ఖాతరు చేయకుండా తాను అనుకున్నదే చేసింది. రాజ్యసభ వైసీపీ ఎంపీలయిన బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య తమ పదవులకు రాజీనామా చేసిన నేపథ్యంలో ఉప ఎన్నిక వచ్చింది. వారి స్థానంలో బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య టీడీపీ,బీజేపీ అభ్యర్థులుగా బరిలో దిగారు. అయితే మోపిదేవి స్థానంలో.. కాకినాడకు చెందిన పారిశ్రామికవేత్త సాన సతీష్‌కు అనూహ్యంగా టీడీపీ అభ్యర్థిత్వం దక్కింది. యనమల రామకృష్ణుడు, టిడి జనార్దన్, దేవినేని ఉమ వంటి మిగతా.. 2లో

# టీడీపీతో నష్టపోయిన యనమల

- వీటికి సమాధానం చెప్పగలవా యనమల?

(సువేరా)



వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయి తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడంవలన తీవ్రంగా నష్టపోయింది యనమల రామకృష్ణుడు యాదవ్ కుటుంబం.

అదెలాగంటే, వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లిక్కర్ వ్యాపారంలో అత్యధికంగా లాభపడింది ఎక్కువ ఆర్డర్లు పొందింది యనమల అల్లుడుకు చెందిన పీఎంకే డిస్టిలరీ మాత్రమే.

అప్పట్లో రాష్ట్రంలోని అన్ని డిస్టిలరీలను నయనా భయాన బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి లాగేసుకున్న వైసీపి ప్రభుత్వం యనమల అల్లుడికి మిగతా.. 2లో



బహుజనుల తల్లి రూపమే తెలంగాణ తల్లి రూపం

2లో



వైయస్ జగన్ పరువు నష్టం దావా కేసు

3లో



బ్రెజిల్ నుంచి డ్రగ్స్ అంటూ నాడు హంగామా చేశారు

4లో



ఏబీకి జగన్ హయాంలో తీరని అన్యాయం

5లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

2

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, డిసెంబర్ 2024

## విశాఖ పోర్టులో 483 మెట్రిక్ టన్నుల

# రేషన్ బియ్యం సీజ్

(మొదటిపేజీ తరువాయి..)

రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను ఎంచుకున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.

కాకినాడ పోర్టులో నిఘా పెంచడంతో విశాఖ పోర్టు నుండి గత రెండు నెలల కాలంలో 70వేల మెట్రిక్ టన్నుల బియ్యం తరలించినట్లు తెలిపారు. ఇటీవల అధికారుతో సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేశామన్నారు. పక్కా సమాచారం ఆధారంగానే తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

రెండు పోర్టుల్లో నిఘాను పెంచామని ఈ క్రమంలో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. అనకాపల్లిలో కూడా తనిఖీలు జరుపుతామన్నారు. రాబోయే రోజుల్లో రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు ఉక్కుపాదంతో ముందుకు వెళుతున్నామని అందులో భాగంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యం అక్రమాలను అరికడతామన్నారు.

దాదాపుగా కోటి 48లక్షల కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి క్వాలిటీ ఆఫ్ రైస్ ప్రాక్ట్ ఆఫ్ ఇండియా పేరుతో ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని తద్వారా వేల కోట్లు సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇతర దేశాలలో చాలామంది పేదలు ఈ బియ్యాన్ని తీసుకునే విధంగా అక్రమార్కులు తెగబడుతున్నారని చెప్పారు.

అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఐడీ ద్వారా సిట్‌ను ఫామ్ చేశారని తెలిపారు. విశాఖలో పట్టుబడ్డ బియ్యం అక్రమ రవాణాపై సిట్‌కు నివేదిక అందజేస్తామన్నారు. బియ్యం అక్రమ రవాణా సాగకుండా ప్రక్షాళన చేయడంలో అధికార యంత్రాంగం, మీడియాతో కలిసి పనిచేస్తామన్నారు. మన దేశం గురించి, భద్రత గురించి అందరం



ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు దాదాపు రూ.12,800 కోట్ల మేర ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్తితుల్లోనూ రేషన్ బియ్యం ఎగుమతి కాకుండా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజ్యసభకు బీద, సాన, కృష్ణయ్య

(మొదటిపేజీ తరువాయి..)

సీనియర్లను కాదని, కొత్త ముఖమైన సాన సతీష్‌ను తెరపైకి తెచ్చిన నాయకత్వం అందరినీ విస్మయపరిచింది. కాగా ఈ ముగ్గురికీ రాజ్యసభ సీటు దక్కుతుందని, గత నెల 30న 'రాజ్యసభ అభ్యర్థులు ఖరారు' పేరిట వెలువరించిన వార్తా కథనం ఇప్పుడు నిజమయింది.

నిజానికి సాన సతీష్ అభ్యర్థిత్వం తెరపైకి రావడంతో, రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక ప్రకటన ఆలస్యమయింది. పార్టీ నాయకత్వానికి తప్ప, పార్టీ శ్రే ణులకు ఆయన పేరు తెలియకపోవడం, ఆయనపై గతంలో అనేక కేసులు నమోదుకావడం వంటి కారణాలతో సతీష్ పేరుపై పార్టీ వర్గాల్లో తీవ్ర అభ్యంతరం వ్యక్తమయింది. అసలు ఆయన పార్టీలోకి ఎప్పుడు వచ్చారన్న ప్రశ్నలు టీడీపీ సోషల్‌మీడియా సైనికులు సంధించడం విశేం.

అయితే మోపిదేవితో ఆయనే ఎంపీ పదవికి రాజీనామా చేయించుకుని, ఆమేరకు ఆయనను 'సంతృప్తిపరిచే' బాధ్యత కూడా సతీషే తీసుకున్నందున.. ఆ సీటు సానకే ఇవ్వడం ధర్మమని నాయకత్వం భావించింది. దానితో ఆయన పేరు చర్చలోకి వచ్చిన వెంటనే.. టీడీపీ సోషల్‌మీడియా సైనికులు, తీవ్రమైన వ్యాఖ్యలతో తమ అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరకు తూర్పు గోదావరి జిల్లా నేతలకూ ఆయన పట్ల సానుకూలత వ్యక్తం కాకపోవడం విశేషం.

దానితో పార్టీ నాయకత్వం ఆయన పేరు పరిశీలనలో, కొంచెం తర్జనభర్జన పడింది. అందువల్లే అభ్యర్థుల ప్రకటన ఆలస్యం అయినట్లు కనిపిస్తోంది. చివరకు సాన అభ్యర్థిత్వం అంశంలో ఎలాంటి ఒత్తిళ్లు, విమర్శలకు లొంగకూడదని.. ఎవరెన్ని విమర్శలు చేసినా, ఎంత అసంతృప్తి ఉన్నా సతీష్‌కే సీటు ఇవ్వాలని ఆర్టీ అధినేత చంద్రబాబునాయుడు- జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నిర్ణయించారు.

దీన్నిబట్టి ఇకపై పాన్టీ వర్గాల్లో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ.. విమర్శలకు లెక్కచేయకుండా, తాము అనుకున్న దానినే అమలుచేయాలనే స్థిరమైన నిర్ణయానికి వచ్చినట్లు, సతీష్ అభ్యర్థిత్వం స్పష్టం చేసింది.

అయితే ఈ ఎంపికలో పొలిట్‌బ్యూరో ప్రమేయం ఏమీ లేకపోవడం గమనార్హం. నిజానికి గత ఆరు నెలల నుంచీ వివిధ ఎంపికలపై, పొలిట్‌బ్యూరో భేటీలు నిర్వహించడం లేదు. ఇది గత సంప్రదాయానికి భిన్నం.గతంలో పొలిట్‌బ్యూరోలో చర్చించిన తర్వాతనే అభ్యర్థిత్వాలు ఖరారు చేసే సంప్రదాయం ఉండేదన్నది తెలిసిందే. కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థుల ఎంపికపై.. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఇద్దరే కసరత్తు చేసి, తుది నిర్ణయం తీసుకునే కొత్త సంప్రదాయం మొదలవడం.. పార్టీలో కనిపిస్తున్న సరికొత్త పరిణామం.

కాగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి ఇస్తున్నట్లు.. పార్టీ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబునాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యసభ అభ్యర్థులతోపాటు, ఈ విషయాన్ని కూడా ప్రకటించడం గమనార్హం. ప్రస్తుతం క్యాబినెట్‌లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు బాబు ప్రకటన పరిశీలిస్తే, దానిని నాగబాబుకు ఇస్తారని ఖాయమయిపోయింది.

అయితే గతంలో వైసీపీ నుంచి చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి.. వైసీపీ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో రాజీనామా చేయించుకున్నందున, ఆ స్థానం బాలినేనికి ఇచ్చి, మంత్రి పదవి ఇస్తానని పవన్ హామీ ఇచ్చారన్న ప్రచారం, పార్టీ వర్గాల్లో సాగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్సీ పోతుల సునీత స్థానాన్ని బీటెక్ రవికి ఇచ్చేందుకు సూత్రప్రాయ నిర్ణయం జరిగిపోయిందన్న ప్రచారం జరిగింది.

అయితే సతీష్ అభ్యర్థిత్వంపై పీటముడి నెలకొన్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ సైతం, ఆయన పేరుపై అభ్యంతరం వ్యక్తం చేశారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో జరిగింది. ఈ క్రమంలో ఎవరూ ఊహించని విధంగా నాగబాబు పేరు ప్రకటించడం ద్వారా.. పవన్‌ను సంతృప్తిపరిచినట్టయిందని, పార్టీ సీనియర్లు విశ్లేషిస్తున్నారు.

ఇక బీజేపీలో సైతం గతానికి భిన్నంగా కొత్త పరిణామం చోటు చేసుకుంది. బీసీ నేత ఆర్.కృష్ణయ్య తన పదవికి రాజీనామా చేసే సమయంలో, మళ్లీ ఆ పదవి తనకి ఇస్తేనే రాజీనామా చేస్తానన్న షరతుతోనే, తన పదవికి రాజీనామా చేసినట్లు ప్రచారం జరిగింది. దానితో అంతా అనుకున్నట్లుగా.. నామినేషన్‌కు ఒకరోజు ముందుగా కృష్ణయ్య బీజేపీ తీర్థం తీసుకోవడం, అదే సమయంలో పార్టీ అభ్యర్థిగా బీ ఫారం తీసుకోవడం ఏకకాలంలో జరిగిపోయాయి. ఆరకంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక కథ సుఖాంతమయింది.

# టీడీపీతో నష్టపోయిన యనమల

(మొదటిపేజీ తరువాయి..)

చెందిన డిస్టిలరీని మాత్రం ముట్టలేదు సరికదా ..ఆ డిస్టిలరీకి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చింది. ఇదెలా సాధ్యం?

ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మారిన లిక్కర్ పాలసీ వలన ఇతర లిక్కర్ తయారీ కంపెనీలు డిస్టిలరీలు అన్నిటికీ అన్ని పాపులర్ బ్రాండ్ లు వచ్చేసరికి, యనమల అల్లుడు డిస్టిలరీకి ఆర్డర్లు సన్నగిల్లి పోయాయి.కాబట్టే యనమలకు కడుపుమంట మొదలైంది.

అందుకుతోడు యనమల తన కుమార్తెకు మంత్రి వర్గంలో చోటుతో పాటు మంచి పోర్టుఫోలియో ఇవ్వాలని, తన అల్లుడిని తెదేపా నుంచి కేంద్రమంత్రిగా నియమిం చాలని, తనకు రాజ్యసభ సీటు ఇవ్వాలని లేదా ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర ,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో ఒక రాష్ట్రానికి గవర్నర్ గా నియమించాలని డిమాండ్ చేశాడు, ఇవేమీ వీలుపడకపోయేసరికి వైసీపీతో చేతులుకలిపి తెలుగుదేశంపార్టీని బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు.

నారాచంద్రబాబు నాయుడు గత నాలుగు దశాబ్దా లుగా యనమలను పామును పాలుపోసి పెంచినట్లు పెంచా రు. యనమలకు అనవసరంగా స్థాయిని పెంచి పార్టీకి నష్టం చేశారు. యనమల అదే అదునుగా పార్టీలో తనకు తిరుగులేనట్లుగా ప్రవర్తించారు. ఇతర సీనియర్లను అందరినీ అవమానించడం గ్రూపులు కట్టడం ద్వారా పార్టీకినష్టం కలిగించేలా వ్యవహారించడం చేశారు. పార్టీకి ఏనాడు ఆర్థిక సహాయం అందించలేదు, పార్టీని ఆదుకోలేదు, కార్యకర్తలకు న్యాయం చేయలేదు, తూర్పు గోదావరి జిల్లాలో పార్టీని నాశనం చేశాడు. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిన తరువాత అయిదేళ్లలో యన మల ఏ ఒక్కరోజు కూడా పార్టీ కోసం.. బీసీల కోసం.. యాదవుల కోసం కష్టపడలేదు. పోరాడలేదు.

# కూటమిపై వైసీపీ 'కోవర్టు' కుట్ర!

(మొదటిపేజీ తరువాయి..)

నియోజకవర్గ ఇన్చార్జిలను చేర్చుకుంది. చివరకు ఎన్నికల్లో ఏమైంది? జగన్ గెలిచారు కదా? జూపూడి ప్రభాకర్‌రావు, కారెం శివాజీ టీడీపీ లోకి వెళ్లి మళ్లీ మా పార్టీలోకి వచ్చారు కదా? ఎదుటిపార్టీ వారిని చేర్చుకుని, దానిని నిర్వీర్యం చేయాలన్న వాళ్ల కోరికనే మాకు ఇప్పుడు బ్రహ్మాస్త్రం అవుతుంది. తర్వాత ఏమవుతుందో మీరే చూస్తారు కదా" అని సీమకు చెందిన మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

### ఇంత విజయం వచ్చినా చేరికలు ఇంకెందుకు?

కాగా వైసీపీ నుంచి వస్తున్న వారిని టీడీపీ,జనసేనలో చేర్చు కుంటున్న వైఖరిపై, టీడీపీలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. జనసేనలో ఈ అభ్యంతరాలు అంత పెద్దగా లేకపోయినా, టీడీపీలో మాత్రం క్యాడర్ నుంచి చాలాకాలం నుంచి నిరసన ఎదురవుతోంది. అధికారంలో ఉన్నందున ఆ నేతలంతా అవసరాల కోసం చేరుతున్నారని, వైసీపీ అధికారంలో ఉండగా మాపై అక్రమ కేసులు పెట్టించిన మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు ఇప్పుడు మా పార్టీలో చేరితే మేం వారితో కలసి ఎలా పనిచేస్తాం? వారంతా అధికారంలో ఉన్నంతవరకూ పార్టీలో ఉంటారని, ఎన్నికల ముందు మళ్లీ వైసీపీకే వెళ్లిపోతారన్న విషయం నాయకత్వం విస్మరిస్తోందంటున్నారు. అసలు ఇంత పెద్ద భారీ విజయం సమకూరిన తర్వాత కూడా, వైసీపీ నేతలను చేర్చుకోవలసిన అవసరం ఏం వచ్చిందని నాయకులు ప్రశ్నిస్తున్నారు. 'మేం అధికారంలోకి వచ్చి ఆరునెె లలయింది. ఇప్పటి¯ పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు

లేవు. నియోజకవర్గ స్థాయిలో మార్కెటింగ్ కమిటీలు, దేవలాయ కమిటీలు వేయలేదు. ఎమ్మెల్యేలు చెబితే పదవులిచ్చే కాలం పోయింది. ఇక మాకే దిక్కులేకపోతే, కొత్త వారికి ఏం న్యాయం చేస్తారు? అసలు ఇప్పుడు కొత్తగా ఇతర పార్టీల నుంచి చేర్చుకోవలసిన పనిలేదు. బస్సు కెపారిటీకి మించి నడిస్తే ఏమవుతుంది? కూలిపోతుంది. మా నాయకత్వం వైసీపీ వాళ్లను చేర్చుకుని ఆ పార్టీని ఖాళీ చేయియించాలన్న ఆలోచన అమాయకత్వం. ఉన్నవారికి పదవులిస్తే మేమే రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాం. అలాకాదని వైసీపీ నేతలను చేర్చుకుంటే, ఇక పార్టీకి నియోజకవర్గాల్లో జెండా పట్టే కార్యకర్తలు కూడా దొర కర"ని ఓ టీడీపీ సీనియర్ నేత విశ్లేషించారు.

# కృష్ణయ్యకు సభ్యత్వ కార్డు, రాజ్యసభ సీటు

(మొదటిపేజీ తరువాయి..)

సాదరంగా బీజేపీలోకి ఆహ్వానిస్తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య...తన పదవీకాలం మరో నాలుగేళ్లు ఉండగానే- తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. బీసీల సంక్షేమానికి, వారి అభ్యున్నతి కోసం తాను ఇప్పటివరకు అనేక పోరాటాలు చేశానని- తన సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ నేతలకు తాను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. పేద వర్గాలకు, బీదలకు తాను చేసిన పనులను బీజేపీ అధిష్టానం, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఇతర నాయకులు పరిగణనలోకి తీసుకుని- తనకు రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించారని అన్నారు.

బీసీల అభివృద్ధి దిశగా తాను పనిచేస్తానని అన్నారు. బీజేపీలో ఓ విధానం ఉందని- దశల వారీగా బీజేపీ అందరినీ ఆదుకుంటుందని చెప్పారు. అంత్యోదయ బీజేపీ లక్ష్యమని.. అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధిని తన ఆశయంగా ఉందని- ఆ దిశగా పార్టీ పనిచేస్తోందని అన్నారు. తనకు పార్టీ ఏ కర్తవ్యం అప్పగించినా నెరవేరుస్తానని చెప్పారు. బీసీ నేత కృష్ణయ్య రేపు తన నామినేషను దాఖలు చేస్తారని ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారధి తెలిపారు. బీజేపీ దేశవ్యాప్తంగా బీసీలను ముందుకు తీసుకెళ్తోందని- రాబోయే రోజుల్లో కృష్ణయ్య బీజేపీ వైపు నుంచి తన వాదన గట్టిగా రాజ్యసభలో వినిపిస్తారని అన్నారు.

# మధ్యయుగాల చక్రవర్తులు పాలనలా ఇవాళ నడవదు

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోంది

### - అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

ఆరు దశాబ్దాలుగా రకరకాల రూపాల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజలు తెలియజేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆనాడు సోనియాగాంధీ ఒక ఉదాత్తమైన నిర్ణయం తీసుకున్నారు

తెలంగాణ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని 2009, డిసెంబర్ 9న ప్రకటించారు. అందుకే డిసెంబర్ 9కి ఎంతో ప్రాధాన్యత ఉంది. అధికారికంగా ఇప్పటి వరకు తెలంగాణ తల్లి ప్రతిరూపాన్ని ప్రకటించలేదు...ప్రజల ఆకాంక్షలు గౌరవించలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యమ సందర్భంలో యువత గుండెలపై రాసుకున్న టీజీ అక్షరాలను వాహనాలకు పెట్టుకున్నాం..

ఉద్యమ కాలంలో స్ఫూర్తిని నింపిన జయ జయహే తెలంగాణ గీతాన్ని మన రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం. ఇప్పటి వరకు అధికారికంగా తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదించకపోవడం దురదృష్టకరం. తెలంగాణ దేవత, తెలంగాణ తల్లి రెండు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.. వజ్ర వైఢూర్యాలతో, భుజకీర్తులు, కిరీటాలతో ఉండాలా? తల్లిలా ఉండాలా అని ప్రస్తావన వచ్చినప్పుడు... తల్లి ప్రతిరూపమే ఉండాలని మేధావులు సూచించారు..

తెలంగాణ తల్లిని చూస్తే మన తల్లిని చూసిన స్ఫురణ కలిగేలా బహుజనుల తెలంగాణ తల్లిని ఇవాళ ప్రతిష్ఠించుకోబోతున్నాం. నాలుగుకోట్ల తెలంగాణ సమాజమంతా ఏకమై ఇవాళ పండగ వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోబోతున్నాం. దురదృష్టవశాత్తు కొంతమందికి ఇది నచ్చలేదు.

ఒక వ్యక్తి, ఒక పార్టీ ఆలోచనే తెలంగాణ సమాజం ఆలోచన అనుకోవడం తప్పు. మధ్య యుగాల చక్రవర్తులు



పాలనలా ఇవాళ నడవదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోంది.ఇవాళ సాయంత్రం 6 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోబోతున్నాం. ఈ ఒక్కరోజు తెలంగాణ సమాజం కోసం సమయం ఇద్దాం.. ఇవాళ వివాదాలకు తావు ఇవ్వొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా.ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు జరుపుకుందాం. దేవత ఆశీర్వదిస్తుంది. తల్లి ప్రేమను అందిస్తుంది.ఆ తల్లి అవతరణ ఉత్సవాలను గొప్పగా జరుపుకుందాం.

# బహుజనుల తల్లి రూపమే తెలంగాణ తల్లి రూపం

- తెలంగాణ తల్లి కన్నతల్లి ప్రతిరూపం
- ప్రతీ ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ వేడుకలు
- సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

మీ అందరినీ చూస్తోంటే కృష్ణా, గోదావరి నదులు ఇక్కడ ప్రవహిస్తున్నట్లు ఉంది.చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోయే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. భూలోకంలో ఏ ప్రాంతానికైనా, ఎవరికైనా గుర్తింపు తల్లితోనేమన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం తల్లి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతిపై దాడి చేయడమే కాదు... అవమానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ఒక వ్యక్తి, ఒక రాజకీయ పార్టీ తమ గురించి మాత్రమే ఆలోచించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టారు.ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చా లని, మా సహచర మంత్రులతో చర్చించి ఈ నిర్ణయం తీసు కున్నా.తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా గత పాలకులు వాహనాలకు టీజీ బదులు టీఎస్ అని నిర్ణయిం చారు.అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే టీజీని అధికారికంగా వాహనాలకు ఏర్పాటు చేసేలా అమలులోకి తీసుకొచ్చాం. ఉద్యమ సమయంలో స్ఫూర్తిని నింపిన జయ జయహే తెలంగాణ గీతాన్ని పదేళ్లుగా రాష్ట్ర గీతంగా ప్రకటించలేదు.ప్రజా ప్రభుత్వంలో ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం. రాష్ట్ర పరిపాలనకు గుండెకాయ లాంటి సచివాలయంలో కవి అందెశ్రీ ని సంన్మానించుకోవడం నాకు జీవితకాలం గుర్తుండే సందర్భం. ఉద్యమ కాలంలో వివిధ రాజకీయ పార్టీలు తెలంగాణా తల్లికి వివిధ రూపాలు ఇచ్చారు.

కానీ ఇప్పటివరకు తెలంగాణ తల్లి రూపాన్ని అధికారికంగా ప్రకటించలేదు.అందుకే ప్రజా ప్రభుత్వం బహుజనుల తల్లి రూపమే తెలంగాణ తల్లి రూపంగా అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ తల్లిని చూస్తే కన్నతల్లి ప్రతిరూపంగా స్ఫురిస్తోంది.



డిసెంబర్ 9 ఒక పవిత్రమైన రోజు.. ఒక పండుగ రోజు. ఈ రోజు మన ఆలోచనలన్నీ అమ్మ చుట్టూనే ఉండాలని ఒక పండుగలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, అవినీతి నుంచి అభివృద్ధి వైపు, తెలంగాణను పునర్నిర్మాణం వైపు తీసుకెళుతున్నాం.తెలంగాణ కోసం సర్వం కోల్పోయిన కవులను గుర్తించాలని, గౌరవించాలని ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి, అందెశ్రీ, గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావులను ప్రభుత్వం గుర్తిస్తోంది.. వారికి 300 గజాల ఇంటి స్థలంతో రూ.కోటి నగదు, తామర పత్రం అందించనున్నాం.

కొంతమందికి బాధ, ఆవేదన, దుఃఖం ఉండొచ్చు. వాళ్ల రాజకీయ మనుగడకు ఈ నిర్ణయాలు ప్రమాదకరమని వాళ్లు అనుకోవచ్చు. కానీ ఒక కుటుంబం కోసమో, ఒక రాజకీయ పార్టీ కోసమో మనం తెలంగాణ సాధించుకోలేదు..

ఉమ్మడి రాష్ట్రంలో అవమానాలు ఎదుర్కొన్నాం. తెలంగాణలో పదేళ్లు నిర్లక్ష్యానికి గురయ్యాం.ఇక అలాంటి అవమానాలు, నిర్లక్ష్యాలు ఉండకూడదని ప్రతీ ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ వేడుకలు ప్రభుత్వ పరంగా నిర్వహిస్తాం..

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, డిసెంబర్ 2024



# యనమల ఏనాడైనా బీసీల గురించి మాట్లాడారా?

- బీసీలకు ఏ అన్యాయం జరిగిందో యనమల చెప్పాలి
- శెట్టిబలిజలకు సరైన పదవి రాకపోవటానికి యనమలే కారణం
- యనమల కులాల పేర్లు పెట్టి బహిరంగ లేఖ రాయడం ఎంతవరకు సబబు ?
- టీడీపీ సీనియర్ నేత, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు
- రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్



**రాజమహేంద్రవరం,మహానాడు:**

40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న యనమల ఏనాడైనా బీసీల గురించి మాట్లాడారా? బీసీ సమస్యలపై పోరాడారా? కాకినాడ సెజ్ లో బీసీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రితో కూర్చొని మాట్లాడొచ్చు కదా ? యనమల కులాల పేర్లు పెట్టి బహిరంగ లేఖ రాయడం ఎంతవరకు సబబు ?

యనమల తనకు పదవి రాలేదని ఇలా లేఖ రాశారని భావిస్తున్నాను. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో కాపులు, శెట్టిబలిజలు ఉన్నారు.. ఈ వర్గాలకు మంత్రి పదవి కోరుకోవడం సమంజసం.

ఇప్పటివరకు శెట్టిబలిజలకు సరైన పదవి రాకపోవటానికి యనమలే కారణమని భావించాల్సి ఉంటుంది. తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి, ఇప్పుడు అధికారంలో ఉండి ఇలా బహిరంగ లేఖ రాయడం ఏమాత్రం సరికాదు. టిడిపిలో యనమల క్రమశిక్షణ గీత దాటారా లేదా అన్నది మా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మా యువనేత లోకేష్ బాబు చూసుకుంటారు.

బీసీలకు ఏ అన్యాయం జరిగిందో ఏ వ్యక్తులు ద్వారా జరిగిందో వివరంగా యనమల సమాధానం చెప్పాలి. ఏ వ్యక్తులు అన్యాయం చేస్తే ఆ వ్యక్తులు పేర్లు చెప్పాలి కానీ, ఆ పేర్లు చివర ఆ కులాలను చేర్చి వారి మనోభావాలు దెబ్బతీయకూడదు. వ్యక్తి చేస్తే ఆ కులానికి ఏమి సంబంధం సమాధానం చెప్పాలి. వారి కోసం పోరాటానికి మీరు సిద్ధంగా ఉన్నారా?

# వైయస్ జగన్ పరువు నష్టం దావా కేసు

- ఈనాడు, ఆంధ్రజ్యోతికి ఢిల్లీ హైకోర్టు సమన్లు



**న్యూఢిల్లీ,మహానాడు:**

వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఈనాడు, ఆంధ్రజ్యోతికి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. అదానీ గ్రూప్ వ్యవహారంలో తనపై తప్పుడు వార్తలు రాసి పరువుకు భంగం కలిగించారంటూ ఆ రెండు పత్రికలపై వైయస్ జగన్ రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేశారు.

అదానీ గ్రూప్ కేసుకు సంబంధించి అమెరికాలో దాఖలు చేసిన అభియోగ పత్రంలో తన పేరు లేకున్నా, ఉన్నట్లుగా కట్టు కథలు రాశారని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ పత్రికల్లో తనకు వ్యతిరేకంగా రాసిన కథనాలను తొలగించాలని కూడా వైయస్ జగన్ కోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సోమవారం విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు.. ఈనాడు, ఆంధ్రజ్యోతికి సమన్లు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేసింది.

రాష్ట్ర చరిత్రలో అత్యంత చౌకగా యూనిట్ రూ.2.49 చొప్పున 'సెకీ' (కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ)తో విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై నిరాధార ఆరోపణలతో దుష్ప్రచారం చేస్తూ కథనాలు ప్రచురించిన ఈనాడు, ఆంధ్రుజ్యోతికి వైయస్ జగన్ తరఫు న్యాయవాదులు ఇటీవల లీగల్ నోటీసులు జారీ చేశారు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, డిస్కంల మధ్య అత్యంత పారదర్శకంగా జరిగిన ఆ ఒప్పందంపై తప్పుడు కథనాలు ప్రచురించినందుకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, దాన్ని ప్రముఖంగా మొదటి పేజీలో ప్రచురించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అందుకు ఆ పత్రికలు స్పందించకపోవడంతో, వాటిపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేశారు.

అలాగే, ఆ పత్రికల్లో తనకు వ్యతిరేకంగా రాసిన కథనాలు కూడా తొలగించేలా ఆదేశించాలని కోరుతూ, వైయస్ జగన్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పైనా కోర్టు స్పందించింది. ఈ వ్యవహారం తర్వాత పిటిషనర్ వైయస్ జగన్‌పై రాసే కథనాలకు న్యాయపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది.

# టెక్నాలజీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ

**నల్లపాడు, మహానాడు:** రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడానికి ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇప్పటికే టీసీఎస్, గూగుల్ వంటి కార్పొరేట్ కంపెనీలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకు వస్తున్నాయని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ అన్నారు. నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రాంతీయ స్థాయి టెక్ ఫెస్ట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు



చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మెరుగైన సాంకేతిక విద్యను అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రముఖ కంపెనీలతో ప్రత్యేక శిక్షణ అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని, కళాశాల స్థాయిలో క్యాంపస్ ఇంటర్వ్యూలో రాణించేలా శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐ.టి మంత్రి నారా లోకేష్ సారథ్యంలో త్వరలో విశాఖ కేంద్రంగా భారీ సంఖ్యలో ఐటీ కంపెనీలు రానున్నాయని, ఇప్పటికే టీసీఎస్, గూగుల్ కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయని మన్నవ మోహన కృష్ణగారు వెల్లడించారు. ఈ ఫెస్ట్‌లో గెలుపొందిన వారికి మన్నవ మోహన కృష్ణ బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు సామినేని కోటేశ్వరరావు, సామినేని ఫణి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# 'సిట్' పరిధిని పెంచాలి

- పౌర సంఘాల విజ్ఞప్తి

**గుంటూరు, మహానాడు:**

రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా ఉన్న వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో నియమించిన సిట్ పరిధిని పెంచాలని జన చైతన్య వేదిక, మానవత, అవగాహన, నేస్తం, కోవిడ్ ఫైటర్స్,రేట్ పేయర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఇక్కడి జన చైతన్య వేదిక హాలులో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడారు. రేషన్ బియ్యంను రాష్ట్రంలో 80 శాతం లబ్ధిదారులు వినియోగించుకోవడం లేదని, కేవలం 10 రూపాయల లోపు ధరలకే దళారీలకు అమ్ముకుంటున్నారని అన్నారు.

స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేలకు, అధికార యంత్రాంగానికి ఆదాయవనరుగా మారిందన్నారు. ప్రతి మండలానికి ఒక్క ఏజెంట్‌ను నియమించుకొని వారి నుండి ప్రతి నెల లక్ష రూపాయలు దండుకుంటున్నారన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సన్న




బియ్యం, మిల్లెట్స్, కోడిగుడ్లు, పాలు, రాగి పిండి, జొన్న పిండి లాంటివి అందించడం ద్వారానే అవినీతికి అడ్డుకట్ట వేయగలమన్నారు. లేదా నగదు బదిలీ పథకం ద్వారా ప్రతి కిలో బియ్యానికి 40 రూపాయలు చొప్పున నగదు బదిలీ చేయడం ద్వారా లబ్ధిదారులైన పేదలకు ఫలితం దక్కుతుందన్నారు. అవినీతి కీ స్వస్తి పలకగలమన్నారు.

# ఎమ్మెల్సీగా బొర్రా గోపీ మూర్తి

**కాకినాడ, మహానాడు:**

రాష్ట్ర శాసన మండలి, తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలో అభ్యర్థి బొర్రా గోపీ మూర్తి అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైయ్యారు. సోమవారం స్థానిక జెఎన్టియూ కాకినాడ ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 14 టేబుళ్లపై ఉదయం 8 గంటలకు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటకే పూర్తయింది. ఈ ఎన్నికలో మొత్తం పోలైన 15,494 ఓట్ల లెక్కింపులో 814 చెల్లని ఓట్లు పోనూ మిగిలిన 14,680 వాలిడ్ ఓట్లలో బొర్రా గోపీమూర్తి కి 9,165 ఓట్లు తొలి రౌండ్ లోనే లభించాయి.



ఈ ఎన్నికలో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణరావు కు 5,259, దీపక్ పులుగుకు 102, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి)కి 81, డాక్టర్ నాగేశ్వరరావు కవలకు 73 ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా నిర్ధేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, వీటికి మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిటైల్డ్ కౌంటింగ్ లోనే 9,165 ఓట్లు లభించడంతో, ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, కాకినాడ ఆయనను (బొర్రా గోపీ మూర్తి) ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధ్రువపత్రాన్ని అందజేశారు.

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మీడియాతో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీ గా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రగతిలో విద్యారంగ ప్రాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలిపారు.

# పాలన చేతకాక, మాపై నిందలు వేస్తున్నారు

- ధాన్యం సేకరణ, మద్దతు ధర రెండూ లేవు
- నెల్లూరులో వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రెస్‌మీట్.

**నెల్లూరు,మహానాడు:**

ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని, రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతోందని సీఎం చంద్రబాబు చెబితే.. ఈరోజు కొన్ని పత్రికలు మాత్రం మాట మార్చి అవకతవకలు, తప్పులు జరుగుతున్న మాట వాస్తవమే కానీ, అవి గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అంటూ వారి చేతకానితనాన్ని తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. ఏదైతేనేం.. ఈరోజు ఈనాడులో వచ్చిన కథనం చూస్తే ప్రభుత్వ అసమర్థతను అంగీకరించిందని అర్థమవుతుంది. కానీ చంద్రబాబు అసమర్థతను దాచిపెట్టి వాస్తవాలను వక్రీకరించి ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందే తప్ప, రైతులకు మేలు చేసేలా వ్యవహరించడం లేదు.

వైయస్సార్‌సీపీ నాయకుల మీద కేసులు పెట్టి వేధించడంలో ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారంపై లేదని మేం చెప్పిన మాటలే నిజమయ్యాయి.

వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా రూ.13,500కు బదులు రూ.20 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు చేయడం లేదు. అసలు దాని గురించి ఏ నాయకుడూ మాట్లాడడం లేదు. వారు చెప్పిన అన్నదాత సుఖీభవ అనేది చివరికి చంద్రబాబు సుఖీభవ అన్నట్టుగా మారింది.

మద్ధతు ధర దక్కకపోవడానికి వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయాలే కారణమని చెప్పిన మీ మాటలే నిజమైతే.. ఈ ఆరు నెలలు ప్రక్షాళన చేయకుండా గాడిదలు కాస్తున్నారా? చంద్రబాబు పదే పదే చెప్పే 40 ఏళ్ల అనుభవం, టెక్నాలజీ, రియల్ టైం గవర్నెన్స్, డీప్ టెక్ ఏమయ్యాయి?.

రైతులకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి చంద్రబాబుకి లేకపోవడం వల్లే వారి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. రైతుల సమస్యలపై చంద్రబాబుకి చిత్తశుద్ధి లేనందునే, ఆ నెపాన్ని గత మా ప్రభుత్వం మీద, అధికారుల మీద నెట్టేసి పబ్బం గడుపుతున్నారు. మీ ప్రాధాన్యాలు అమరావతి మీద ఉంటే, అధికారులను తిడితే ఏం ప్రయోజనం ఉంటుంది?.

ధాన్యం కొనాలని కానీ, రైతులకు మేలు చేయాలని కానీ చంద్రబాబుకి లేదు. అందుకే కాలయాపన కార్యక్రమాలతో తన వైఫల్యాలను అధికారులపైకి నెట్టాలని చూస్తున్నారు. అయితే అనుకూల మీడియాలో కథనాలు రాయించుకున్నంత మాత్రాన మీరు చేసిన పాపాలు తొలగిపోవు. రైతులు మిమ్మల్ని క్షమించరు. మీరు చెప్పిందల్లా రైతులు వింటారనుకుంటే అంతకన్నా పొరపాటు



మరొకటి ఉండదు. మంత్రి నాదెండ్ల మనోహర్‌కి రైతులు ఎన్నిసార్లు వాట్సప్‌లో హాయ్ హాయ్ అని మెసేజ్‌లు పెట్టినా పట్టించుకున్న దాఖలాలే లేవు.

జగన్ హయాంలోనే రైతులకు గిట్టుబాటు ధర లభించిందని టీడీపీ సానుభూతిపరులు కూడా అంగీకరించారు. ధాన్యం సేకరణ విధానాలు బాగున్నాయని వారు చెప్పారు. రైతుల ఇబ్బందులపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి వాటిని పరిష్కరించారు. మంచి పనిమంతుడు కాబట్టే వాటిని అధిగమించి రైతులకు అండగా నిలిచారు.

చిత్తశుద్ధితో పని చేసిన సీఎం జగన్ అయితే, ప్రెస్‌మీట్ల సీఎం చంద్రబాబు, ఏమీ చేయకుండానే ఆహా ఓహో అని తన భుజాలు తానే తట్టుకుంటున్నాడు. జగన్ సీఎంగా ఉండగా బస్తాకు నిర్ధారించిన ధర కన్నా అదనంగా అందుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ నేడు చంద్రబాబు పాలనలో కనీస మద్ధతు ధర కూడా రైతులకు దక్కని పరిస్థితి నెలకొంది. రైతుల కష్టాన్ని దళారులు, మిల్లర్లు కలిసి భోంచేస్తున్నారు. కానీ ఆ నెపాన్ని మాత్రం మాపై నెడుతున్నారు.

# విజయసాయిరెడ్డికి మతి భ్రమించింది

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయటంలో కుట్రకోణం దాగి ఉందేమోనని ఇక్కడి పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసు ఉన్నతాధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని, లుక్ అవుట్ నోటీసులు ఇచ్చిన కూడా నిస్సిగ్గుగా చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం విజయ సాయి రెడ్డికే చెల్లిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఇక్కడి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

కాకినాడ పోర్టును జగన్ రెడ్డి, విజయ సాయి రెడ్డి బెదిరించి రాయించేసుకున్న వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే మైండ్ గేమ్ ఆడుతున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. చంద్రబాబుపై ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చేసరికి చంద్రబాబు బతికి ఉంటే.. ఆయన్ను జైల్లో వేస్తాం అంటూ మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి చంచల్ గూడ ఏ-2 ఖైదీనన్న విషయం మరిచిపోతే ఎలా అని గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 10, డిసెంబర్ 2024

## జగన్ రోడ్డెక్కితే అడుగడుగునా నిలదీతలు ఖాయం

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

నూజండ్ల, మహానాడు: చేసినవన్నీ చేసి ఇప్పుడు పోరుబాట అంటూ బూటకపు యాత్రలతో రోడ్లపైకి వస్తే జగన్‌ను అడుగడుగునా ప్రజలు నిలదీయడం ఖాయమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక సంస్థల నిధుల మళ్లింపు నుంచి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల వరకు వేలకోట్లు మింగేసిన పాపాలకే జగన్ ప్రభుత్వం మాకొద్దని ప్రజలు ఛీకొట్టిన సంగతి అప్పుడే మరిచిపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. నూజండ్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు మండల వ్యాప్తంగా వివిధ సమస్యలపై 139 అర్జీలు వచ్చాయి. బాధితులతో



నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని భరోసా కల్పించారు.









## వల్లభనేని వంశీ, అనుచరుల అరాచకాలు అన్నీఇన్నీ కావు!

- టీడీపీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- ఉద్యోగాల పేరుతో బురిడి... రూ.కోటి 30 లక్షలకు టోకరా.. బాధితుల గగ్గోలు
- 'దేశం' పట్ల సానుకూలంగా ఉండడంతో భూమి కబ్జాకు వైసీపీ నేతల యత్నం

మంగళగిరి, మహానాడు:

అప్పటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బినామీలుగా ఉండి.. ఆయన అరాచకాలకు తొత్తులగా వ్యవహరిస్తూ.. టీడీపీ కార్యాలయంపై దాడితో పాటు రౌడీయిజం, సెటిల్ మెంట్లు, భూ ఆక్రమణలు, కబ్జాలు, సంతకాల ఫోర్జరీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, బినామీల పేరుతో బ్యాంకులకు కుచ్చు టోపిలతో పాటు అనేక మోసాలకు పాల్పడిన నిమ్మగడ్డ బ్రాహ్మణి, తోడెటి బెంజిమెన్, తోడెటి విజయ్ కుమార్, చిలువూరి జయరాజు, చిలువూరి జాన్, దొండపాటి ప్రభాకర్, గొడ్డళ్ల రామారావు, పింద్రాల పుల్లయ్యలపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు గన్నవరం నియోజకవర్గానికి చెందిన బొడ్డు విజయ్ కుమార్, హరీష్ తదితరుల ఫిర్యాదును స్వీకరించారు. అర్జీ స్వీకరించిన నేతలు అధికారులతో విచారించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

- తాము టీడీపీ సానుకూల పరుమలనే కక్షతో తమ పొలాన్ని కబ్జా చేసేందకు కుట్ర చేసి తమపై అక్రమ కేసులు పెట్టి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాప్ రెడ్డి, బాలనాగిరెడ్డి అనుచరులు నాగరాజు, ఉరుకుందప్పలు తమను వేధిస్తున్నారని కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామానికి చెందిన మహదేవప్ప నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
- తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన లీలావతి, పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తూ.. టీటీడీ, రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి తమ వద్ద రూ. కోటి ముప్పై లక్షలు కృష్ణమూర్తి అతని భార్య కొట్టేశారని.. వారిపై చర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇప్పించాలని వారు నేతల ముందు మొరపెట్టుకున్నారు.
- తిరుపతి జిల్లా రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయితీ తారకానగర్ కు చెందిన కె. సంపూర్ణమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తాను పది సంవత్సరాల నుండి ఉంటూ.. ఇంటిపన్ను కరెంట్ బిల్లు కటుకుంటున్న ఇంటిని వైసీపీ నేతలు కూల్చేస్తామని బెదిరిస్తున్నారని.. తన ఇంటికి పట్టా మంజూరు చేసి తనను బెదిరిస్తున్న వైసీపీ నేతలను శిక్షించాలని ఆమె గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేసింది
- తనకు రావాసిన డబ్బులు ఇప్పించవలసిందిగా పోలీసులను అభ్యర్థిస్తే.. తన దగ్గర డబ్బులు తీసుకున్న వ్యక్తి వెనుక వైసీపీ నేతలు ఉన్నారని వారితో వెళ్లి మాట్లాడుకోవాలని పోలీసులు తమకు చెబుతున్నారని.. కడప జిల్లా పులివెందులకు చెందిన పకృద్దీన్ నేతలకు తెలిపారు. చంద్రగిరి గ్రామానికి చెందిన కుమర్ బాబు నుండి తనకు రావాల్సిన డబ్బులు రూ. 2,00,000 వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- దివ్యాంగులైమన తమకు 2017 లో చిట్వేలి మండలం, గట్టుమీదపల్లి వద్ద ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను ఇప్పటికి చూపించలేదని.. తమకు కేటాయించిన ఇంటి స్థలాలను తమకు అప్పగించి తమ సొంత ఇంటి అవస్థలను తొలగించాలని అన్నమయ్య జిల్లా చిట్వేలి మండం తిమ్మాయపాలెంకు చెందిన పలువురు దివ్యాంగులు విజ్ఞప్తి చేశారు.
- గుంటూరు జిల్లా, వట్టి చెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తూ. వర్షం నీరు బయటకు వెళ్లకుండా మట్టి కట్టలు అడ్డం వేయడంతో తమ పొలాలు మునిగి ఇబ్బంది పడుతున్నామని.. నల్లూరి నాగేశ్వరరావు, సింగయ్యలపై చర్యలు తీసుకొని వర్షపు నీటితో పంట పొలాలు మునగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- కడప జిల్లా, వెంపల్లె మండలానికి చెందిన సింగిరెడ్డి రామముని రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో జి ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్ట్ కింద తమ పొలం నుండి మంచినీటి పైపు లైన్ వెళ్లిందని.. దానికి తమకు రావాల్సిన పరిహారాన్ని వైసీపీ నేతలు తమకు రాకుండా అడ్డుకున్నారని.. తమకు రావాల్సిన పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.









## బ్రెజిల్ నుంచి డ్రగ్స్ అంటూ నాడు హంగామా చేశారు

- కంటైనర్లను సీజ్ చేశారు, అరెస్టులు చేశారు
- ఇప్పుడు దర్యాప్తులో డ్రగ్స్ లేవు అంటూ సీబీఐ నిర్ధారించింది
- రాజకీయ ప్రయోజనాల కోసం మా ప్రభుత్వంపై బురదచల్లేందుకే ఈ డ్రగ్స్ డ్రామా
- దీనిలో ఆపరేషన్ గరుడ, ఇంటర్ పోల్, సిబిఐ సంస్థలను పావులుగా వాడుకున్నారు
- ఇప్పుడు నిజాలు బయటకు వచ్చాయి
- ఇటువంటి తప్పుడు ఆరోపణలు, కక్షసాధింపు దర్యాప్తులపై ప్రధానమంత్రి, హెూంమంత్రిని కలుస్తాము
- సమయం ఇవ్వకపోతే వారికి లేఖలు రాస్తాము
- ఆనాడు మా ప్రభుత్వ ప్రతిష్టపై బురదచల్లేందుకు కుట్ర చేశారు
- ఆరోపణలు చేసిన అత్యున్నత వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేశారు?
- తప్పుడు ఆరోపణలు చేసిన ఎజెన్సీలపై చర్యలు తీసుకోవాలి
- ఇటువంటి అబద్దపు ఆరోపణల వల్ల దేశ ప్రతిష్టకే మచ్చ
- శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ వెల్లడి
- విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం,మహానాడు:

విశాఖ తీరానికి డ్రగ్స్ వచ్చాయంటూ తప్పుడు ఆరోపణలు చేసిన దర్యాప్తు సంస్థలపై చర్య తీసుకోవాలని కోరుతూ దేశ ప్రధాని, హెూంమంత్రిని కలుస్తున్నట్లు శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

విశాఖపట్నంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా డ్రగ్స్ పేరుతో చేసిన హైడ్రామా వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో బయటకు రావాలని అన్నారు. రాజకీయ కక్షసాధింపుకు దర్యాప్తు సంస్థలను పావులుగా వాడుకున్నారని, ఆయా సంస్థలపైన విచారణ జరిగితేనే ఈ మొత్తం వ్యవహారంలో వాస్తవాలు వెలుగుచూస్తాయని అన్నారు. ప్రధాని, హెూంమంత్రులు సమయం ఇవ్వకపోతే వారి కార్యాలయాలకు లేఖలు రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...ఆనాడు వైయస్ఆర్ సిపి ప్రభుత్వంపై బురదచల్లారు. బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్ తో కూడిన కంటైనర్లు వచ్చాయని మా ప్రభుత్వంపై ఒక మచ్చ తీసుకువచ్చేలా ఆనాడు పలు ఆరోపణలు చేశారు. ఆపరేషన్ గరుడ, ఇంటర్ పోల్, సిబిఐలను రంగంలోకి దింపి దర్యాప్తు అంటూ హడావుడి చేశారు. విశాఖ తీరంలో కంటైనర్లను సీజ్ చేయడం, ఒకరిద్దరిని అరెస్ట్ కూడా చేశారు. తీరా ఇప్పుడు సిబిఐ దాదాపు ఎనిమిది నెలల తరువాత ఆ కంటైనర్లలో ఎటువంటి డ్రగ్స్ లేవు అంటూ క్లీన్ చీట్ ఇచ్చింది.

వ్యవస్థలను మేనేజ్ చేసింది ఎవరో బయటకు రావాలి. ఎన్నికలకు ముందు ఒక్కసారిగా డ్రగ్స్ అంటూ ఎవరు ఈ డ్రామాకు శ్రీకారం చుట్టారు. దర్యాప్తుసంస్థలను పావులుగా వాడుకుని మా ప్రభుత్వంపైన ఎలా బుదరచల్లారు, దర్యాప్తు సంస్థలను తప్పుడు విధానంలో ఉపయోగించుకున్నారు, వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేశారో బయటకు రావాల్సిన అవసరం ఉంది.

ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని దెబ్బతీయాలనే కుట్రకోణం కూడా దీనిలో ఉందనే అనుమానాలు ఉన్నాయి. ఇది మా ప్రభుత్వంపైనే కాదు, దేశ ప్రతిష్టపైన కూడా మచ్చగా మిగిలిపోయే పరిస్థితి ఏ్పడింది. ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిని వెలుగులోకి తీసుకురావాలని కేంద్రాన్ని కోరుతున్నాం.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుంభకోణాలపై వేసిన సిట్ ను, తరువాత వైయస్ఆర్ సిపి ప్రభుత్వం కొనసాగించింది. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మా హయాంలో భూకుంబకోణాలు జరిగాయని కూటమి పార్టీలు ఆరోపిస్తున్నాయి.

ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. మీకు ధైర్యం ఉంటే సిట్ దర్యాప్తును బైట పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. దీనిలో ఎవరు తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ సదస్సులకు ముందే సిట్ దర్యాప్తు నివేదికను ఎందుకు బయట పెట్టలేదు? వ్యవస్థలను మేనేజ్ చేయడం సీఎం చంద్రబాబుకు అలవాటుగా మారింది.

విశాఖ డెయిరీపై విచారణకు సభాసంఘాన్ని నియమిస్తామని ప్రభుత్వం చెప్పిన సందర్భంలో ఉభయ సభలకు సంబంధించిన సభ్యులను భాగస్వాములను చేయాలని వైయస్ఆర్ సిపి కోరింది. దీనిపై శాసనసభ స్పీకర్, చైర్మన్ లతో కూడా శానసమండలి ప్రతిపక్షనేతగా నేను స్వయంగా మాట్లాడాను. తీరా సభాసంఘంను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎమ్మెల్సీలకు చోటు లేకపోవడం బాధాకరం. ఇది సభా సంప్రదాయం కాదు. దీని వెనుక ఎవరి వత్తిడి ఉందో అర్థం కావడం లేదు. రాజకీయ కారణాలతోనే ఎమ్మెల్సీలకు చోటు కల్పించలేదని భావిస్తున్నాం.

వైఎస్సార్సీపీ ప్రభుత్వం మనబడి నాడు-నేడు పేరుతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపరేఖలను మార్చేందుకు చేసిన పనుల్లో కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాం. వైయస్ జగన్ అమలు చేసిన ఈ పథకంలో ఆధునీక రూపుదాల్చిన పాఠశాలల్లో కూర్చుని సీఎం చంద్రబాబు మేగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆనాడు మా ప్రభుత్వం పాఠశాలలను ఎంత గొప్పగా తీర్చిదిద్దిందో రాష్ట్ర ప్రజలకు మరోసారి గుర్తు చేశారు.

ఇందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం. వైయస్ జగన్ పై కోపంతో నాడునేడు పెండింగ్ పనులను నిలిపివేయ కూడదని, ఈ రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును రాజకీయాలతో ముడిపెడ్డకూడదని కోరుతున్నాం.

### ఈ ఏడాది తల్లికి వందనంకు మంగళం

ఎన్నికలకు ముందు నీకు పదిహేను వేలు... నీకు పదిహేను వేలు అంటూ హామీలు గుప్పించి మరీ ప్రకటించిన తల్లికి వందనం పథకంకు ఈ ఏడాది చంద్రబాబు ప్రభుత్వం మంగళం పాడినట్లే భావిస్తున్నాం. కనీసం మెగామీట్ లో దానిపై సీఎం చంద్రబాబు స్పందించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఇ విధానం, టోఫెల్ శిక్షణ, సబ్జెట్ టీచర్లు, బైజూస్ ట్యాబ్ లు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రమంగా వాటన్నింటినీ కనుమరుగు చేస్తున్నారు. వైయస్ఆర్ సిపి పై కోపంతో విద్యార్థులకు ఉపయోగపడే అన్నింటినీ తొలగించడం మంచిది కాదు. దీనిపై మెగా మీట్ లో పలుచోట్ల విద్యార్థుల తల్లిదండ్రులు మిమ్మల్ని ప్రశ్నించారు. ఇకనైనా వాటిపై కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

### మా హయాంలో ఒక్క ప్రభుత్వ ం పాఠశాల కూడా మూతపడలేదు

ఈ రాష్ట్రంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి ఒక హేతుబద్ద విధానంలో ఉండాలని ఆనాడు మా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందుకు అనుగుణంగా పాఠశాలలను విలీనం చేశామే తప్ప, ఒక్క పాఠశాలను కూడా మూసేయలేదు. 117 జీఓ ప్రకారం కనీసం 19 మంది విద్యార్థులు ఉన్న చోట ఒక టీచర్ ను, అంతకు మించి ఉన్న చోట్ల ఇద్దరు టీచర్లను నియమించాం. శాస్త్రీయంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

రాష్ట్రంలో ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమైంది. రైతులకు మేలు చేసేలా అధికార యంత్రాంగాన్ని సన్నదం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలుగుదేశంకు అనుకూలమైన ప్రతిక ఈనాడులోనే ఈ విషయాన్ని చాలా స్పష్టంగా రాశారు. అధికారులు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అనే విషయాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి లేదా?

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు అయ్యింది, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వైఫల్యాలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని పార్టీ ఒక కార్యాచరణను ప్రకటించింది. ఈ నెల 13న ధాన్యం సేకరణపై, 27వ తేదీన పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా, జనవరి 3వ తేదీన ఫీజురియాంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టబోతున్నాం.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వారిని నిలదీయడం, ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ప్రజలకు న్యాయం చేసే వారు మా పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఈ రోజు మూడు జిల్లాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నేతలతో కలిసి సమావేశం నిర్వహించుకున్నాం.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, డిసెంబర్ 2024

# ఇంకా ఒక్క నెలే ఉంది

- రోడ్ల మరమ్మతు ముమ్మరం చేయండి
- వెనుకబడ్డ డివిజన్ అధికారులపై కఠిన చర్యలుంటాయ్
- వారాల వారీగా టార్గెట్ ఫిక్స్ చేసుకోండి
- ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు
- రోడ్ల పనుల ప్రగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి జనార్దన్ రెడ్డి



**విజయవాడ, మహానాడు:** సంక్రాంతి పండుగ నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా రహదారుల మరమ్మతు పనులను మరింత ముమ్మరం చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం మేరకు ఒక నెల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో.. నిర్దిష్ట కాల వ్యవధిలో పనులను పూర్తి చేసేలా.. ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని మంత్రి అధికారులకు సూచించారు. విజయవాడలోని ఈ ఎన్ సీ కార్యాలయం నుంచి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి మాట్లాడారు.

అయిదేళ్ళపాటు నరకయాతన చూసిన ప్రజలకు మెరుగైన రహదారులు కల్పించాలనే లక్ష్యంతో.. రోడ్ల మరమ్మతులకు సంబంధించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుందన్నారు. ఈ దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. రాష్ట్రంలోని మొత్తం 45,378 కి.మీ మేర రాష్ట్ర, జిల్లా ప్రధాన రోడ్లు ఉండగా, అందులో 22,299 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. మొత్తంగా రూ. 861 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి 2468 కి.మీ మేర రోడ్లను గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు.

ఇప్పటికే ముఖ్యమంత్రి సైతం రోడ్ల ప్రగతిపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఆరా తీస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు మరింత నిబద్ధత పనిచేయడం ద్వారానే సకాలంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. కొన్ని జిల్లాల్లో రోడ్ల మరమ్మతుల పనులు వెనుకబడి ఉండటంపై మంత్రి సంబంధిత డివిజన్ అధికారులపై సీరియస్ అయ్యారు. ప్రభుత్వం రోడ్ల విషయంలో సీరియస్ గా ఉన్న నేపథ్యంలో సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అధికారులపై చర్యల తీసుకోక తప్పదని మంత్రి హెచ్చరించారు.

ఈశాన్య రుతుపవనాల కారణంగా దక్షిణ కోస్తా, రాయలసీమల్లో కురిసిన వర్షాలతో ఆయా ప్రాంతాల్లో పనుల్లో కొంత జాప్యం జరిగిందని, ఇకపై ఆయా ప్రాంతాల్లోనూ మరింత ముమ్మరంగా పనులు ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత డివిజన్ల అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే దాదాపు అన్ని చోట్ల టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన నేపథ్యంలో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు.

ఇకపై రోడ్ల మరమ్మతుల కోసం చేయబోయే పనులను వారం రోజులకు ఒకసారి టార్గెట్ ఫిక్స్ చేసుకుని అందుకను గుణంగా పనిచేయాలని ఆదేశించారు. రేపు మరొకసారి వారాల వారీ ప్రణాళికలు – టార్గెట్ కు సంబంధించి సమీక్ష చేస్తానని, అందరూ అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని.. ఏ వారంలో ఎన్ని కి.మీ పనులు చేయాగలరో టార్గెట్ ఫిక్స్ చేసుకుని నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. నూతన సంవత్సరంలో రాష్ట్రంలో రోడ్లకు సంబంధించి ఎటువంటి విమర్శలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో పనితీరు ఉండాలన్నారు.

రోడ్లకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని.. అర్జీలను పెండింగ్ లో ఉంచడం సరికాదని, ఈ విషయంలో అలసత్వం వహించే అధికారులపై కూడా చర్యలు ఉంటాయన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తోందని, అదే సమయంలో రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.. రోజు వారీ రోడ్ల పనుల ప్రగతికి సంబంధించి అప్ డేట్స్ అందిస్తూ.. ఎక్కడైనా లోపాలుంటే ఆయా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొచ్చి తక్షణమే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈ ఎన్ సీ నయిముల్లా, ఇతర ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏబీకి జగన్ హయాంలో తీరని అన్యాయం





- ఆర్నెల్లయినా ఏబీకి పదవి ఇవ్వరేం?
- కమ్మకులమే అడ్డమైతే ఆ మాటే చెప్పండి
- అప్పుడు ఏం చేయాలో మేమూ అదే చేస్తాం
- ఓట్ల శాతం లెక్కించి కమ్మ కులానికి అన్యాయం చేయొద్దు
- ఏబీ వెంకటేశ్వరరావు ఆత్మీయ సమ్మేళనంలో కమ్మ సేవా సమితి నేత గుమ్మడి రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,మహానాడు:** రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావుకు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర అన్యాయం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 6 నెలలు పూర్తి అయినా





ఆయనకు న్యాయం జరగక పోవడం బాధాకరం. వైసిపి దుర్మార్గాలను ఎదుర్కోవాలంటే ఏబీ లాంటి వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంది. ఒక వేళ కమ్మ అనే కులం అడ్డం వస్తే ఆయనకు సముచిత స్థానం ఇవ్వలేము అని చెప్పేయండి బాబు గారు! ఎన్నికల ముందు బాబు గారు నేను మారాను, మారాను అని చెప్పారు. మార్పు కనపడట్లేదు. ఓట్ల శాతం లెక్కించి కమ్మ కులానికి అన్యాయం చేయొద్దు. ఏబీ కి న్యాయం జరగక పోతే కమ్మ సంఘాలుగా మేము రోడ్డు ఎక్కుతాము.

# కోలాహలంగా బీజేపీ సంస్థాగత ఎన్నికలు

**గుంటూరు, మహానాడు:** నగరంలోని పశ్చిమ అసెంబ్లీ ఆరవ మండలంలో ఏటీ అగ్రహారంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సంస్థాగతంగా పోలింగ్ బూత్ అధ్యక్షుల ఎన్నిక మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈదర శ్రీనివాసరెడ్డి నిర్వహణలో కోలాహలంగా జరిగింది. మండలంలో 186 బూత్ నుండి 197 బూత్ వరకు పోలింగ్ బూత్ అధ్యక్షులు ఎన్నిక అయ్యారు. వారికి రిటర్నింగ్ అధికారి ఎన్నిక నియామక పత్రాలని అందచేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర పదాధికారి కొక్కెర శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఎన్నికయిన బూత్ అధ్యక్షులని దుశ్శాలువాలు, పూల దండలతో సత్కరించి, వారితో స్థానిక బూత్ ల పరిధిలో ఆనందోత్సాహలతో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. బీజేపీలో మాత్రమే పార్టీ రాజ్యాంగం ఉందని, ఆ ప్రకారం క్షేత్ర స్థాయిలో బూత్ అధ్యక్షులు ఎన్నిక జరగడం అతి పెద్ద రాజకీయ ప్రజాస్వామ్యం అని అన్నారు. కార్యకర్తకు జీవిత కాలం గుర్తుండిపోయే గౌరవం ఒక్క బీజేపీలో మాత్రమే ఉంటుందని, దేశం కోసం... ధర్మం కోసం పని చేసే సామాన్య కార్యకర్తలు ఒక్క ఈ పార్టీలోనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి కీలక పర్యవేక్షలుగా జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ ప్రతాప ప్రసాద్, మండల అధ్యక్షుడు లంకా రవిశంకర్, రాష్ట్ర పూర్వ మజ్దూర్ సెల్ కార్యదర్శి



తిరుమలశెట్టి వెంకట రమణ నాయుడు, తడువాయి రామకృష్ణ, మండల సహ రిటర్నింగ్ అధికారి సాయి, మధు, బాదం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 1984 సిక్కుల ఊచకోతకు నాలుగు దశాబ్దాలు న్యాయం దక్కేనా?

స్వతంత్ర భారత దేశంలో జరిగిన అత్యంత దారుణమైన ఊచకోతగా 1984లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ హత్యా అనంతరం సిక్కులపై దేశ వ్యాప్తంగా జరిగిన హత్యాకాండను పేర్కొనవచ్చు.

ఈ దుర్ఘటన జరిగి 40 ఏళ్ళు అవుతున్నా ఇప్పటి వరకు ఆ అల్లర్లు ఏ విధంగా జరిగాయో, ఎవ్వరు బాధ్యులో, ఎంత మందిని చంపారో, ఏమేరకు నష్టాలు జరిగాయో ప్రభుత్వం నిర్దిష్టంగా చెప్పలేకపోతున్నది. బాధితులకు న్యాయం ప్రశ్న తలెత్తడం లేదు.

1984 అక్టోబర్ 31న నాటి ప్రధాని ఇందిరా గాంధీని సిక్కులైన ఆమె ఇద్దరు బాడీ గార్డ్‌లు కాల్చిచంపారు. నవంబర్ 1 నుండి దేశ వ్యాప్తంగా శిక్కులపై సాయుధులైన అల్లరి మూకలు వెంటాడి ఊచకోతకు తెగబడ్డాయి. వివిధ అంచనాల ప్రకారం వాటిల్లో 10,000 మంది కంటే ఎక్కువగా చనిపోయారు. అయితే అధికారిక రికార్డుల ప్రకారం, ఒక్క ఢిల్లీలోనే 2,733 మంది సిక్కులు చనిపోయారు.

వివిధ మానవ హక్కుల సంస్థలు 4,000 మంది వరకు చనిపోయిన్నట్టు చెబుతున్నాయి. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల్లోని వివరాలు కూడా నిర్దిష్టంగా లేవు. హత్యలతో పాటు అనేక గురుద్వారాలు, సిక్కులు నిర్వహించే దుకాణాలు, ఇతర వ్యాపారాలు, వారి గృహాలు కూడా విధ్వంసంకు గురయ్యాయి. దోపిడీలు జరిగాయి. మహిళలపై అత్యాచారాలు జరిగాయి.

ఢిల్లీ వీధులలో అత్యంత పాశవికంగా హత్యాకాండ సాగించారు. మేడలో టైర్లు వేసి మరీ సజీవదహనం చేశారు. నెలల పిల్లల నుంచి 90 ఏళ్ళ ముసలివారి వరకు ఎవ్వరిని వదలలేదు. గర్భస్థ పిండాలను కడుపు చీల్చి, బయటకు లాగి మరీ చిదిమివేశారు. ఆ నాటి అరాచక కాండ గురించి పలువురు ప్రత్యక్ష సాక్షుల కథనాలు ఆ తర్వాత వెలుగులోకి వచ్చాయి.

కత్తులు, కటార్లు వంటి ఆయుధాలతో అత్యంత అమానుషంగా దాడులు జరిపి బాధితులను కొట్టి చంపి సజీవ దహనం చేశారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడంతో హత్యాకాండ పలు రోజులు కొనసాగింది. తమ ప్రధానమంత్రిని హత్య చేయడంతో కలత చెందిన ప్రజల ఆకస్మిక ప్రతిస్పందనగా ఈ మారణహోమాన్ని సమర్ధించే ప్రయత్నాలు జరిగాయి.

అయితే, నిశితంగా పరిశీలన జరిపితే 'సిక్కులకు గుణపాఠం నేర్పడానికి' చాలా చక్కగా రూపొందించిన, సమన్వయంతో కూడిన ప్రణాళిక ప్రకారం జరిగిన్నట్టు అర్ధమవుతోందంటున్నారు కొంతమంది. ఈ దాడులతో భయకంపితులైన సిక్కులు సుమారు 20,000 మంది ఢిల్లీ వదిలి పారిపోయారు. మరో 1,000 మంది వరకు నిరాశ్రయులయ్యారు.

ఇతర రాష్ట్రాల్లో కూడా హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని సిక్కులను కూడా లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయి. ఢిల్లీ దాడులలో మాజీ కేంద్ర మంత్రి హెచ్‌కెఎల్ భగత్, కాంగ్రెస్ నేతలు జగదీష్ టైట్లర్, కాంగ్రెస్ ఎంపీలు సజ్జన్ కుమార్, లలిత్ మకాన్, ధరమ్ దాస్ శాస్త్రి, అల్లర్ల కేసుల్లో, ఆకతాయిలను ప్రేరేపించినందుకు కీలక నిందితులు. అయితే, వీరిలో కేవలం సజ్జన్ కుమార్‌ను మాత్రమే ఢిల్లీ హైకోర్టు దోషిగా నిర్ధారించి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

సిక్కులపై దాడులు కేవలం ఢిల్లీలో మాత్రమే జరిగాయని భావిస్తుంటాము. కానీ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి రామాదులరి సిన్హా పార్లమెంట్‌లో జనవరి, 1985లో ఇచ్చిన సమాధానం ప్రకారం 16 రాష్ట్రాలలో హింసాయుత



సంఘటనలు జరిగాయి. వాటిల్లో 12 రాష్ట్రాలలో హత్యలు జరిగాయి.

ప్రముఖ జర్నలిస్ట్ కుష్వంత్ సింగ్ 'మై బ్లీడిరగ్ పంజాబ్' పేరుతో 1992లో ప్రచురించిన గ్రంథం ప్రకారం ఇందిరా గాంధీ హత్య జరిగిన రాత్రి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక రాజకీయ నాయకులు 'సిక్కులకు ఎప్పటికీ మరచిపోలేని గుణపాఠం ఎలా చెప్పాలో' నిర్ణయించడానికి సమావేశమయ్యారు. పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. గుడిసెల పట్టణాలు, పొరుగు గ్రామాలలో నివసించే అసాంఘిక శక్తులను సమీకరించారు'.

'సిక్కుల గృహాలు, దుకాణాలను గుర్తించారు. కమాండర్ ట్రక్కులలో ఇనుప రాడ్లు, కిరోసిన్ నూనె డబ్బాలు, పెట్రోల్‌లను సమకూర్చుకొని నవంబర్ 1వ తేదీ తెల్లవారుజామున, సిక్కు వ్యతిరేక హింసాకాండను ప్రారంభించారు. ఉక్కు కడ్డీలు, జెర్రీ క్యాన్ల నిండా కిరోసిన్ ఆయిల్, పెట్రోలింగ్‌తో ఆయుధాలతో కూడిన ట్రక్కుల లోడ్లు నగరం చుట్టూ తిరిగారు. గురుద్వారాలకు నిప్పు పెట్టారు' అని అందులో ఆయన వివరించారు.



ఢిల్లీలో, అల్లర్లను అణిచివేసేందుకు పోలీసులు, పారా-మిలటరీ బలగాలు అసమర్థులు కాకపోయినా అందుకు సుముఖంగా లేరని కుష్వంత్ సింగ్ స్పష్టం చేశారు. అసలేమీ జరుగుతుందో గ్రహించడానికి అధికారులకు 24 గంటల సమయం పట్టింది. కర్ఫ్యూను ప్రకటించినా, విధించలేదు. చూడగానే కాల్పులు జరిపే అధికారం ఇచ్చినా, ఎక్కడా ఎవ్వరు అమలుపరచలేదు.

వీధులలో పెట్రోలింగ్ పార్టీలు ఎక్కడ కనిపించకపోయినా ప్రభుత్వ ఆధీనంలోని ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఎక్కువగా వినిపించిందని అంటూ ఆయన ఆ నాటి భయానిక దృశ్యాలను గుర్తు చేసుకున్నారు. గడువుకన్నా ముందే రాజీవ్ గాంధీ ఎన్నికలకు వెళ్లారు. అన్ని ప్రచార సాధనాల ద్వారా భారీ ప్రచారం ప్రారంభించారు. అన్ని భాషల పత్రికలలో పూర్తి పేజీ ప్రకటనలు ఇచ్చారు.

పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజిత్ సింగ్ నరులా, నవంబర్ 1 ఉదయం స్థానిక టెలివిజన్‌లో ఇందిరా మృతదేహం ఉన్న తీన్ మూర్తి వెలుపల ఉన్న జనం "ఖూన్ కా బద్లా ఖూన్" , "ఖూన్ కా బద్లా ఖూన్" అని నినాదాలు చేయడం చూసి ఆశ్చర్యపోయారు. సర్దార్ ఖౌమ్ కే గద్దర్, లేదా 'సర్దార్లు దేశ ద్రోహులు' అని పెద్ద సంఖ్యలో ఆవేశపూరితంగా నినాదాలు ఇస్తుంటే వారిని ఆపడానికి ప్రభుత్వ అధికారులు ఎవ్వరు ప్రయత్నించగా పోవడాన్ని చూసారు.

నూతనంగా ప్రధాని పదవి చేపట్టిన రాజీవ్‌గాంధీ కూడా అటువంటి నినాదాలను ఆపే ప్రయత్నం చేయలేదు. తరచుగా వినిపించిన ఇతర నినాదాలు: "మార్ డియో సలోన్ కో," (ఆ వెధవలను చంపండి), "సిఖోన్ కో మార్ దో ఔర్ లూట్ లో,"(సిక్కులను చంపి వారిని దోచుకోండి), "సర్దార్ కోయి భీ నహిన్ బచ్నే పై" (ఏ సర్దార్‌ని తప్పించుకోనివ్వవద్దు).

అల్లర్లపై దర్యాప్తు జరిపిన నానావతి కమీషన్ 2005లో ప్రభుత్వంకు సమర్పించిన చివరి నివేదికలో హింసాత్మక దాడులు జరిగిన తీరును పరిశీలిస్తే, బహుశా సిక్కులపై దాడులు కాంగ్రెస్ లేదా వారి మద్దతుదారులు లేదా కొన్ని ఇతర సంస్థలు లేదా సంఘాలచే నిర్వహించబడి ఉండవచ్చని స్పష్టం చేసింది. రాకబ్ గంజ్ సాహిబ్ గురుద్వారా వద్ద విధ్వంసం సృష్టించిన గుంపులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమల్ నాథ్, వసంత్ సాఠే ఉన్నట్టు ప్రత్యక్ష సాక్షులు పేర్కొనడం గమనార్హం.

ప్రధాని రాజీవ్ గాంధీ నవంబర్ 19, 1984న తన ప్రసంగంలో 'ఇందిరాజీ హత్య తర్వాత దేశంలో కొన్ని అల్లర్లు జరిగాయి. ప్రజలు చాలా కోపంగా ఉన్నారని మాకు తెలుసు. కొన్ని రోజులు భారతదేశం అల్లాడిపోయినట్టు అనిపించింది. కానీ ఒక బలమైన వృక్షం కూలినప్పుడు, దాని చుట్టూ ఉన్న భూమి కొద్దిగా కంపించడం సహజం" అంటూ స్పష్టంగా ఈ అల్లర్లను సమర్ధించారు.

గురుచరణ్ సింగ్ బబ్బర్ సంపాదకీయంలో ఈ అల్లర్లపై ప్రచురించిన ఒక గ్రంథంలో ఒక సంఘటనను వివరించారు. మాజీ ప్రధాని, చరణ్ సింగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాజీవ్ గాంధీని కలుసుకుని, కాంగ్రెస్ ఎంపీలు తమ మద్దతుదారులను కస్టడీ నుండి విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన కథనాలను ప్రస్తావించారు.

## మన్మోహన్ సింగ్ ప్రకటన

2005లో, భారత ప్రధానమంత్రి, స్వయంగా సిక్కువాడ్కైన డాక్టర్ మన్మోహన్ సింగ్, ఈ సంఘటనలపై తాజా న్యాయ విచారణకు సంబంధించి లోక్‌సభలో ఈ విధంగా చెప్పారు.

1984లో ఏమి జరిగింది? భయంకరమైన జాతీయ విషాదం. అది మనందరినీ సిగ్గుపడేలా చేసింది. ఇందిరా గాంధీ హత్య, సిక్కు వ్యతిరేక అల్లర్లకు దారితీసిన తదుపరి సంఘటనలు. ఆ ఘోరమైన సంఘటనలు రెండూ ఎప్పుడూ జరగకూడదు. అవి మన జాతీయ మనస్సాక్షికి మచ్చ.

ఈ విషయంలో ఎవ్వరికీ భిన్నాభిప్రాయాలు ఉండవలసిన అవసరం లేదు. కానీ ఒక ప్రశ్న తలెత్తుతుంది: "మనం ఇక్కడ నుండి ఎక్కడికి వెళ్తాము? 21 సంవత్సరాలు గడిచాయి%ో% ఒకటి కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి. ఇప్పటికీ ఏదో నిజమో బయటపడలేదు. న్యాయం గెలవలేదు అనే భావన కొనసాగుతోంది.

అందువల్ల, ఈ సువిశాల భారతదేశంలో న్యాయాన్ని మన ప్రజలు అభినందిస్తున్నారనే భావనను కలిగించే ప్రక్రియలను మనం వేగవంతం చేసే మార్గాలను కనుగొనడం మన సమిష్టి బాధ్యత. చర్చ ఆ స్వరాన్ని తీసుకుంటే బాగుండేది. కానీ%ో% చర్చ పక్షపాత ధోరణిలో ఉంది. దాని ప్రయోజనం నెరవేరదని నేను సభకు గౌరవంగా చెబుతున్నాను. మరోసారి చెప్పండి, ఇది జాతీయ అవమానం, గొప్ప జాతీయ, మానవ విషాదం.

**- విశ్వ సంవాద కేంద్రం సౌజన్యంతో**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, డిసెంబర్ 2024

## మీ కాంగ్రెస్ తల్లి బర్త్ డే కోసం.. మా తెలంగాణ తల్లిని బలిచేస్తావా?

- **ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,మహానాడు: ఇదీ అసలు ముచ్చట. ఏటా డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుతారట. రేవంత్..సోనియా బర్త్ దేను అధికారికంగా జరపడం కోసమా.. ఈ తతంగమంతా? మీ కాంగ్రెస్ తల్లి బర్త్ డే కోసం.. మా తెలంగాణ తల్లిని బలిచేస్తావా?

అంత అభిమానం ఉంటే.. మీ గాంధీ భవన్‌లో జరుపుకో.. లేదా ఢిల్లీ వెళ్లి 10 జనపథ్‌లో చేసుకో. అంతేకానీ..మీ పార్టీ జరుపుకోవాల్సిన బర్త్ డే ఫంక్షన్ ను తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దుతావా? ఒకప్పుడు బలిదేవత అన్నావ్.. ఇప్పుడు బర్త్ డే జరుపుతా అంటున్నావ్.

నీ నరానికి నాలుక ఉండకపోవచ్చు.. కానీ.. తెలంగాణ



ప్రజలకు ఆత్మగౌరవం ఉంది.. పార్టీలు మార్చినంత ఈజీగా.. విగ్రహాల రూపురేఖలు మార్చవచ్చని.. అనుకోవడం నీ మూరత్వం. తెలంగాణ తల్లి దివ్య స్వరూపాన్ని కోట్లాది గుండెల నుంచి చెరిపేయొచ్చని అనుకోవడం నీ అమాయకత్వం.

## బియ్యం దోపిడీకి ప్రత్యేక గుర్తింపు కార్డుతో చెక్!

- **20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్**

అమరావతి, మహానాడు: రేషన్ కార్డు అనేది అన్ని సంక్షేమ పథకాలకు ఏకైక అర్హత/ఆధారం అనే విధానానికి స్వస్తి పలికి ఏ పథకానికి సంబంధించిన గుర్తింపు కార్డును ఆ శాఖ ద్వారానే జారీ చేయడం ద్వారా రేషన్ బియ్యం దోపిడీని నియంత్రిచవచ్చని ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలోని తన చాంబరులో ఆయన సోమవారం పాత్రికేయులతో మాట్లాడారు. రేషన్ బియ్యం పంపిణీలో సంస్కరణలు తేవాల్సిన అవసరం ఎంతో ఉందని, అందుకు ప్రత్యేక గుర్తింపు కార్డులు సంబందిత శాఖ ద్వారా జారీచేయాలన్నారు. పి.డి.ఎఫ్. బియ్యం దుర్వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన " సిట్ " పేదల బియ్యం దోపిడీ ముఠా ఆటను కట్టిస్తుందన్నారు. కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అవినీతి బియ్యం వ్యాపారంతో కాదని, సక్రమమైన ఎగుమతులు - దిగుమతుల వ్యాపారంతో అనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు.



పేదలకు పట్టెడు అన్నం పెట్టడానికి మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ రూ.2 కిలో బియ్యం పథకం ప్రారంభించారన్నారు. పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ప్రధాని మోడీ జీ గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రారంభించారు. దీనికి అదనంగా జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఇచ్చే బియ్యం అదనం అన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే, ఆ బియ్యాన్ని విదేశాలకు మళ్లించడం ఎంతో క్రూరమైన చర్య అన్నారు. 2019 - 24 మధ్య పేదలకు అందాల్సిన రూ.80 వేల కోట్ల ఉచిత బియ్యంలో సింహ భాగం అవినీతి పరులకు ఆదాయ మార్గంగా మారిందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16 వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరం అన్నారు. ప్రస్తుతం దాదాపు 10 వేల కోట్లు కేంద్రానికి, 6 వేల కోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుందని, గడచిన అయిదేళ్ళలో రమారమి మొత్తం 80 వేల కోట్లు ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వం 50 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి 30 వేల కోట్లు ఖర్చు అయ్యిందన్నారు.

ఇప్పటివరకు అధికారుల నుండి లభించిన సమాచారం మేరకు 2019 - 24 మధ్య రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయం దాదాపు రూ. 30,000 కోట్లని, 59,08,146 రేషన్ కార్డులకు 1,63,51,364 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు.

2019-24 మధ్య కేంద్ర ప్రభుత్వం దాదాపు చేసిన వ్యయం రూ. 49,200 కోట్లని, 89,35,525 కార్డులకు 2,68,30,006 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. మొత్తం రేషన్ కార్డులు 1,48,43,671 అయితే లబ్ధిదారుల సంఖ్య 4,31,81,370 అని, మొత్తం వ్యయం రూ.79,200 కోట్లు అని ఆయన తెలిపారు.

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా..

- **నా జీవితం మైనార్టీ కుటుంబాలకు అంకితం**
- **మీ ఆదరాభిమానాలే నన్నుఈ స్థాయికి చేర్చాయి**
- **అర్హులైన మైనార్టీలకు పథకాలు అందిస్తా**
- **రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్**

విజయవాడ, మహానాడు: నేను ఈ స్థాయికి రావడానికి కారణం మీ అందరి ఆదరాభిమానాలే కారణమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు. తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ మైనారిటీల ఆత్మ బంధువు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అనునిత్యం ముఖ్యమంత్రి అప్పజెప్పిన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. అర్హులకు తప్పకుండా పథకాలకు దక్కుతాయని, నా జీవితం పేద మైనార్టీ కుటుంబాలకు అంకితమన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులను గుర్తించడానికి అవసరమైతే నేనే వారి దగ్గరకు వచ్చి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. నాకు చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. మంత్రి లోకేష్ స్ఫూర్తిగా.. ఇప్పటి నుండి నన్ను కలవటానికి వచ్చేవారు బొకేలు, షాలువాలు కాకుండా పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ తెస్తే వాటిని తీసుకెళ్లి మంత్రికి అందిస్తానన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఆయన శ్రమే ఆయనకు చైర్మన్ పదవి రావడానికి కారణమైందన్నారు. నిజాయితీకి పట్టం కట్టేలాగా రాజకీయాలు ప్రక్షాళన జరగాలని ముస్తాక్ అహ్మద్ బలంగా నమ్ముతారన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరచిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి



చంద్రబాబు ఒక్కరేనన్నారు. ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తారన్నారు. నేను పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన కాలంలో కూడా ముస్లింలకు, క్రిస్టియన్స్ కు అనేక నిధులను అందించానన్నారు.

శాసన సభ్యుడు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో 164 సీట్లను ప్రజలు అందించారన్నారు. పనిచేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి న్యాయం చేస్తారనడానికి ఇదే నిదర్శనమన్నారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఇస్లాం అంటే సమానత్వం అని కొనియాడారు. రాష్ట్రంలో ఉన్న మైనార్టీలు అందరూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వెంటే నిలబడ్డారన్నారు. తొలుత దివంగత ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు అర్పించారు. అనంతరం రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకూబ్ చైర్మన్ గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో అభిమానులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ప్రేమోన్మాది!

నంద్యాల, మహానాడు: నంద్యాల జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటు చేసుకుంది. నందికొట్కూరులోని బైరెడ్డి నగర్ కు చెందిన ఇంటర్ విద్యార్థినిపై ప్రేమించలేదనే కారణంతో ప్రేమోన్మాది పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తరువాత తాను కూడా నిప్పంటించుకున్నాడు. అయితే, ఈ ఘటనలో బాలిక తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించగా.. ప్రేమోన్మాదికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. బైరెడ్డి నగర్‌కు చెందిన ఓ విద్యార్థిని ఇంటర్ చదువుతుంది. కొద్ది కాలంగా ఓ యువకుడు ప్రేమపేరుతో విద్యార్థిని వెంట పడుతున్నాడు. అతడి ప్రేమను యువతి అంగీకరించలేదు.

దీంతో ఆ యువకుడు నందికొట్కూరు లోని అమ్మమ్మ ఇంట్లో ఉన్న బాలిక సమాచారం తెలుసుకొని ఆదివారం రాత్రి బాలిక నిద్రిస్తున్న సమయంలో ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు.. ఆ తరువాత తానూ నిప్పంటించుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## 'ప్రజా దర్బార్'తోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- **కొమ్మాలపాటి**

విజయవాడ, మహానాడు: ప్రజా దర్బార్ కార్యక్రమంతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తోందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

ప్రజా దర్బారు ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలను నేరుగా నాయకుల దృష్టికి తీసుకువచ్చి సాధ్యమైన మేరకు తక్షణ పరిష్కారం పొందుతున్నారని అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు వారి సమస్యలను నాయకులకు దృష్టికి తీసుకువెళ్తే పరిష్కారం లభించకపోగా, కొత్త సమస్యలు ఎక్కడ వస్తాయోనని భయంతో ఉండేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఏర్పాటుచేసిన ప్రజా దర్బారులో బాధితుల ప్రయోజనకారిగా ఉందన్నారు.



# రెండేళ్లల్లో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం

- **పీహెచ్సీలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం**
- **రానున్న ఐదేళ్ళల్లో ప్రతి ఇంటికి మంచినీరు**
- **ఐటీడీఏలకు పూర్వ వైభవం తెస్తాం**
- **ఉద్యానవన పంటలతో పరిశ్రమల స్థాపనకు కృషి**
- **డీఆర్సీ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

పార్వతీపురం, మహానాడు: జిల్లాలో ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, అధికారుల సమిష్టి కృషి, సహకారంతో జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 33 శాతం గిరిజనులు ఉండే ఈ ప్రాంతం పూర్తిగా పేదరికం జిల్లా అని తెలిపారు.

జిల్లాలో ఇప్పటికీ చాలా గ్రామాలకు రహదారి సదుపాయం లేదని, ఆరోగ్యం బాగాలేకపోతే డోలీ మోతలు తప్పకపోవడం విచారకరమన్నారు. త్వరలో అన్ని మండలాల్లోని రోడ్లు సదుపాయం లేని గ్రామాలను గుర్తించి, రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే తన ముందున్న ధ్యేయమని అన్నారు. ఇందుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి ఆటో లేదా అంబులెన్సు వెళ్లేలా వసతులు కల్పిస్తామన్నారు. నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశల వారీగా చేపడతామని అన్నారు. ముఖ్యంగా మధ్య, చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

పార్వతీపురం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె. అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగింది. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 15 మండలాలకు గాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( పీహెచ్సీలు ) 24/7 ఉన్నాయని, వైద్యులు, సదుపాయాలు, మందులు ఉండాలని, రోగులు వస్తే ఆదరించే పరిస్థితి ఉండాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పీహెచ్సీలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వైద్యులు, మందులు, అంబులెన్సులు వంటి సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. రక్తహీనత లోపం జిల్లాలో ఎక్కువగా ఉందని, దీనిపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆరోగ్యం బాగాలేకపోతే డోలీ మోతలను నివారించేందుకు ప్రతి గ్రామానికి రానున్న రెండేళ్లలో రహదారి సౌకర్యం కల్పిస్తామని, ఇందుకు అవసరమైన ప్రాజెక్ట్ రిపోర్ట్




సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

రానున్న ఐదేళ్లలో ప్రధానమంత్రి సుజల యోజన పథకం కింద ప్రతి ఇంటికీ మంచినీటి వసతి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లలో చాలావరకు నష్టం జరిగిందని, ఇతర రాష్ట్రాల్లో లక్షా ఏభై వేల కోట్ల వరకు నిధులు వెచ్చిస్తే, గత ఐదేళ్లలో రాష్ట్రంలో 2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసారని మంత్రి గుర్తుచేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మిషన్ మోడ్ లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనే కృత నిశ్చయంతో ఉన్నారని, ఈ పథకం కింద రానున్న ఐదేళ్లలో జిల్లాలోని ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఝంజావతి, తోటపల్లి, వంశధార, ఇతర నీటి వనరులు ఉన్నాయని, వాటి ద్వారా సమగ్రంగా తాగునీటిని ఉపయోగించుకొని మన్యం జిల్లా తొలి స్థానంలో నిలవాలని, ఆ బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఇవన్నీ పూర్తయితే జిల్లాకు ప్రధాన సమస్య తీరుతుందని అన్నారు.

జిల్లాలో రెండు ఐటిడీఏలు ఉన్నప్పటికీ గత ఐదేళ్లలో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, కూటమి ప్రభుత్వంలో ఐటిడీఏలు కోలాహలంగా ఉండేవని, వాటికి పునరుజ్జీవం తీసుకువస్తామని మంత్రి చెప్పారు. లాభసాటి ఉద్యానవన పంటలతో పాటు పండ్ల పరిశ్రమలను స్థాపించి మరింత అధిక లాభాలు ఆర్జించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇక్కడ జీడీ, మామిడి, పైనాపిల్ వంటి పండ్ల రసాల తయారుచేసే పరిశ్రమలను నెలకొల్పాలని, ఇందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించి ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని, పూర్తి స్థాయి అధికారులు కూడా లేరని, అందువలన అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉన్నందున, దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి వివరించారు. రూ. 850 కోట్లతో గుంతలు లేని రహదారుల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని, ఈ పనులన్నీ సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

విద్యపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గత ఐదేళ్లలో పాఠశాలలు మూతపడ్డాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17 డిఎస్సీలు జరిగితే, అందులో 11 డీఎస్సీలు ఈ ప్రభుత్వమే నిర్వహించిందని తెలిపారు. మరో 5 మాసాల్లో డీఎస్సీ తీయబోతున్నట్లు మంత్రి తెలిపారు. శ్రీకాకుళం సమగ్ర కలెక్టరేట్ భవనం మాదిరిగా జిల్లాలో కూడా కొత్త కలెక్టరేట్ నిర్మాణం జరగాలని, ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కళ్ళాల్లోని ధాన్యాన్ని తడవకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైతే మిల్లులకు తరలించాలని మిల్లు యాజమాన్యం ఉపక్రమిస్తే తదుపరి చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. లాభసాటి ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి సారించేలా ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.

ఏనుగుల దాడితో రైతులు పండించిన పంటలు నష్టం పోకుండా తగిన చర్యలు చేపట్టాలని డీఎఫ్ఓను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఉన్న పిచ్చి మొక్కలను ఉపాధిహామీ పథకం కింద తొలగించేలా చర్యలు చేపట్టాలని డ్వామా పీడీని ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య సహాయకుల పోస్టులను సంబంధిత శాఖల పరిధిలోకి తీసుకువస్తామని చెప్పారు.

త్వరలో వెటర్నరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని, వెటర్నరీ బిల్డింగులను నాబార్డ్ నిధులతో నిర్మిస్తామని అన్నారు. జిల్లాలో సమీకృత భూసార పరీక్షా కేంద్రాన్ని, మత్స్య పెంపక కేంద్రాన్ని, జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సూపర్ - 6ను తప్పక అమలుచేస్తామని, త్వరలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో రూ. 140 కోట్లతో ఆధునిక వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు.

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రహదారులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనల మేరకు ఇప్పటికే రహదారులతో పాటు ఇతర అభివృద్ధి పనులు గత ఆరు మాసాలుగా జరుగుతూ, జిల్లా అభివృద్ధి పథంలోకి వెళ్తుందని అన్నారు.

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లోని జిల్లా అధికారులను సమన్వయం చేసుకొని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ మంత్రికి తెలిపారు. గౌరవ ఇంచార్జి మంత్రివర్యుల సూచనలు, సలహాలతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషిచేస్తామని కలెక్టర్ మంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి, ట్రైకార్ చైర్మన్ బొరగాం శ్రీనివాసులు, ఎంఎల్సీలు ఇందుకూరి రఘురామ్, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయ కృష్ణ, పార్వతీపురం మునిసిపల్ చైర్మన్ బి. విజయగౌరి, ఎస్పీ ఎస్వి.మాధవరెడ్డి, జేసీ ఎస్.ఎస్. శోభిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, డిసెంబర్ 2024

# నందిని సిద్ధారెడ్డి మీకు ఇది తగునా?

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి**

హైదరాబాద్,మహానాడు:
తెలంగాణ తల్లి విగ్రహంపై దిగజారి మాట్లాడడం సరికాదు. నందిని సిద్ధారెడ్డి మీ ఆరోపణలు విరమించుకోవాలి. దేవతలు, ప్రజలకు ప్రతిరూపం తెలంగాణ తల్లి విగ్రహం. తెలంగాణ తల్లి విగ్రహం ప్రజలను ఆశీర్వధిస్తున్నట్లుగా గొప్పగా ఉంది. తెలంగాణ తల్లి విగ్రహంపై ప్రముఖ రచయిత, కవి, అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి నందిని సిద్ధారెడ్డి దిగజారి మాట్లాడడం ఆయన స్థాయికి తగదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు.



సోమవారం సచివాలయం ఇండియా సెంటర్ లో విలేకరులతో చిన్నారెడ్డి మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహంపై రాద్ధాంతం చేయడం నందిని సిద్ధారెడ్డి కి ఏమాత్రం శ్రేయస్కరం కాదని, ఆరోపణలను సిద్ధారెడ్డీ వెంటనే ఉపసంహరించుకోవాలని చిన్నారెడ్డి సూచించారు.



## సాగర్ - శ్రీశైలం లాంచీలు

సాగర్, మహానాడు:
నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి ఇకపై వారానికి రెండు రోజులు లాంచీలు నడవనున్నాయి. ఈఏడాది నవంబరు లో లాంచీట్రిప్పులను ప్రారంభించి, వారానికి ఒక లాంచీ చొప్పున 800 మందిని శ్రీశైలం తీసుకెళ్లినట్టు పర్యాటక శాఖ తెలిపింది. ఇక నుంచి మంగళ, శనివారాల్లో లాంచీలు నడుపుతామని పేర్కొంది. ఒకవైపు టికెట్ ధర పెద్దలకు రూ.2 వేలు, పిల్లలు(12ఏళ్ల లోపు) రూ.1600, 2 వైపులా రూ.3,000.. రూ.2వేలుగా నిర్ణయించినట్టు స్పష్టం చేసింది.




**ఎక్కువమంది ప్రజలకు తక్కువ ధరల్లో ఉచిత విద్యుత్ అందజేయాలనే కార్యక్రమాల్లో భాగంగా 'రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు' ఆధ్వర్యంలో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం' అనే అంశంపై ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.శ్రీనివాసబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నెలకు 300 యూనిట్స్ వరకు సోలార్ విద్యుత్ తక్కువ వడ్డీకే సౌకర్యం, తేలికైన నమోదు ప్రక్రియ తదితర విధానాల ద్వారా ప్రతి ఇంటిని విద్యుత్ బిల్లు రహితంగా మార్చుకోవడానికి ఏర్పాట్లు చేశామని వారు వివరించారు.**

### భూ సమస్యలను పరిష్కరించే దిశగా

## కూటమి అడుగులు

- **నాలుగో రోజు రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు**

అమరావతి, మహానాడు: భూ సమస్యలను పరిష్కరించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు పెద్దఎత్తున వినతులు/ఫిర్యాదులు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ సదస్సులు శుక్రవారం నుంచి ప్రారంభం కాగా జనవరి 8వ తేదీ వరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లో ప్రజల నుంచి అందిన వినతులను వెంటనే పరిశీలించి వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుల్లో తహసీల్దార్, ఇతర సిబ్బంది కూడా అందుబాటులో ఉంటున్నారు.

మూడో రోజు 695 సదస్సులు నిర్వహించగా.. నాలుగో రోజు నాటికి మొత్తం 1,012 రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. ఇప్పటివరకు ఈ రెవెన్యూ సదస్సులకు 62,868 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ నాలుగు రోజుల్లో మొత్తం 19,403 వినతుల స్వీకరించగా.. 170 సమస్యలకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపించింది. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన 19,403 వినతులు/ఫిర్యాదుల్లో హక్కుల రికార్డు, అస్సైన్‌మెంట్ హౌస్ సైట్స్ , ఏజెన్సీ ల్యాండ్ ప్రాబ్లమ్స్, అస్సైన్‌మెంట్ ప్రభుత్వ భూమి, రీసర్వే గ్రీవెన్స్ , బౌండరీ డెమార్క్రేషన్, రీసర్వే, ఎఫ్-లైన్ పిటిషన్స్, 22A భూములు, రెవెన్యూ గ్రీవెన్స్ , ఇతరమైనవి ఉన్నాయి.




ఇక నాలుగో రోజులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం దొరసానిపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖామాత్యులు మంత్రి ఎస్.సవిత, ఎమ్మెల్యేలు ఎన్. వరదరాజులరెడ్డి, సి.ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు. గోపాలపట్నం మండలం బుచ్చిరాజుపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే గణబాబు, అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బర్నికం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు.




## బీసీ హాస్టల్‌ను సందర్శించిన చీఫ్ విప్ జీవీ

నూజెండ్ల, మహానాడు: స్థానిక బీసీ బాలుర హాస్టల్ ను చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు సోమవారం సందర్శించారు. హాస్టల్ విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే వసతి గదులు కారుతున్నాయని, పారిశుద్ధ్యం క్షీణించిందని, దోమల బెడద అధికంగా ఉందని, హాస్టల్లో టాయిలెట్స్ పిల్లలు చేత కడిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు కోత, వసతి గృహాల్లో ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, కనీసం మంచినీరు కూడా సక్రమంగా లేదని హాస్టల్ విద్యార్థులు తెలిపారు. వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జీవీ జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మంగళగిరిలో ఇంటికే వంట గ్యాస్!

అమరావతి, మహానాడు:
మంగళగిరి - తాడేపల్లి నగర పాలక సంస్థ(ఎంటీఎం)లో పైపులైన్ ద్వారా ఇంటింటికీ వంట గ్యాస్ పంపిణీకి అనుమతివ్వాలని నగరపాలక సంస్థకు మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ అనుమతులు



ఇవ్వడంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ) అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ నెల రెండో వారంలో వినియోగదారుల పేర్లు నమోదు చేస్తారు. ఎవరెవరి ఇంటికి గ్యాస్ కనెక్షన్ కావాలని ముందుకు వచ్చిన వారి ఇళ్లకే పైపులైన్ వేస్తారు.

## మహా కుంభమేళకు 13 వేల రైళ్లు

న్యూఢిల్లీ,మహానాడు:
మహా కుంభమేళాకు 13 వేల రైళ్లు నడపనున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మూడు వేల ప్రత్యేక రైళ్లతో పాటు మొత్తంగా 13 వేల రైళ్లు నడపనున్నట్టు ప్రకటించారు. ప్రయాగరాజ్‌లో వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు



కుంభమేళ జరగనున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో దాదాపు రెండు కోట్ల వరకు భక్తులు రైళ్ల ద్వారా కుంభమేళాకు చేరుకునే అవకాశం ఉండడంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

**ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామానికి చెందిన ఎంపీటీసీ షేక్ బందెల హుస్సేన్ బి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు.**





## డ్రోన్‌లతో నేరాల కట్టడి!

- **దాత వెంకటరావుకు అభినందనలు**
- **డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

ముండ్లమూరు, మహానాడు: తొలిసారిగా దర్శి నియోజకవర్గానికి నేరాల కట్టడికి డ్రోన్ ను వాడడం శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరు లో పోలీస్ శాఖ చేపట్టిన డ్రోన్ షో కార్యక్రమాన్ని సోమవారం డాక్టర్ లక్ష్మి ప్రారంభించి ప్రసంగించారు. దర్శి నియోజకవర్గం రాజంపల్లి కి చెందిన తానీకొండ వెంకటరావు అనే ఎన్నారై ఉదాత్తతతో డ్రోన్ ను పోలీస్ శాఖకు బహూకరించారని తెలిపారు.

ఎన్నారైలు ఇలా మంచి కార్యక్రమాలకు ముందుకు రావడం పాలకులపై ఉన్న నమ్మకమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విజయవాడలో డ్రోన్ షోను నిర్వహించారని తెలిపారు. డ్రోన్‌లను వ్యవసాయానికి, నేరాల అదుపునకు ఉపయోగించుకుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ దాత ఎన్నారై అయిన తానికొండ వెంకట్రావు, ముండ్లమూరు దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండ్లూరి రామారావు, ఎస్సై వై.నాగరాజు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగ పింఛన్లు ఉంటే చర్య!

- **ఏపీలో నేడు, రేపు పింఛన్ల తనిఖీ**

అమరావతి, మహానాడు:
ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం హయాంలో దివ్యాంగులు, ఇతర కేటగిరీల్లో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదులు రావడంతో చర్యలకు సిద్ధమైంది. తొలి విడతలో ఒక్కో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంగళ, బుధవారాల్లో అధికారులు వివరాలు సేకరించనున్నారు. ఇందుకోసం పక్క మండలానికి చెందిన సిబ్బందిని నియమించనుంది. ఒక్కో బృందం 40 మంది పింఛన్లను పరిశీలిస్తుంది.

## పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరిగాయని జగన్ అబద్ధాలు!

- **మండిపడ్డ సోము వీర్రాజు**

అమరావతి, మహానాడు: పేరెంట్స్ కమిటీ సమావేశాలపై జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే.. ఈ నెల ఏడో తేదీన స్కూల్స్ లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు గొప్పగా జరిగాయి. పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేసి శిక్షణ తరగతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రకటించింది. గత ప్రభుత్వం లో ఈ తరహా పేరెంట్స్ మీటింగ్ ఎప్పుడూ జరగలేదు.



కూటమి ప్రభుత్వం నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ దేశంలోనే గొప్ప గా నిలిచాయి. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 50 లక్షలు మంది పాల్గొన్నాన సమావేశాల్లలో అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా విద్యాశాఖ అధికారులు జిల్లాల వారీగా మంచి ఏర్పాట్లు చేశారు.

సీఎం, విద్యాశాఖ మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ పేరెంట్స్, స్టూడెంట్ లతో కలిసి పోయారు. పిల్లలతో కలిసి భోజనాలు చేసి, ఆటలు ఆడుతూ వారిలో ఉత్సాహం నింపారు. కొంతమంది పిల్లలు గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

ఈ మీటింగ్ ల వల్ల అటువంటి పిల్లల గురించి తల్లిదండ్రులు కు చెప్పి వారిలో మార్పు కు కృషి చేశారు. ఇంత గొప్పగా జరిగిన పేరెంట్స్ మీట్ ను కూటమి ప్రభుత్వం స్టంట్ గా జగన్ అభివర్ణించడాన్ని ఖండిస్తున్నాం. వైసిపి ప్రభుత్వం లోనే పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరిగాయని జగన్ అబద్ధాలు చెబుతున్నారు. నాకు తెలిసి ఎక్కడా కూడా ఈ తరహాలో ఇటువంటి పేరెంట్స్ కమిటీ సమావేశాలు జగన్ జమానాలో జరగలేదు. పిల్లలకు పెట్టె భోజనాలు నిర్వహణ అంటే అంశాలను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదు.


ప్రతి స్కూల్‌కి కేటాయించే బడ్జెట్ తెలిసేలా పేరెంట్స్ మీట్ లో అధికారులు వివరించారు.

ఒక పండుగ వాతావరణంలో పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థులు, అందరూ పాల్గొని సందడి చేశారు. ఈ పేరెంట్స్ మీటింగ్ సమావేశాలు దేశంలోనే ఒక గొప్ప అధ్యాయంగా నిలిచాయి. ఇంత చక్కటి కార్యక్రమంపై కూడా జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేయడం సమంజసం కాదు. జగన్ చేసిన వ్యాఖ్యలు ను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నా...

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, డిసెంబర్ 2024

## స్నీక్ పీక్ ఎంట్రీ

### - సాయిదుర్గతేజ్18 కార్నేజ్




మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ చసాయిదుర్గతేజ్18 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. చసాయిదుర్గతేజ్18 ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. "ఇంట్రూడ్ ఇంటు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" గ్లింప్స్ సినిమా కోసం క్రియేట్ చేసిన అద్భుత ప్రపంచంలోకి స్నీక్ పీక్ ఇచ్చింది. ఇప్పుడు, మేకర్స్ బిగ్ అప్‌డేట్‌తో వచ్చారు. చసాయిదుర్గతేజ్18 కార్నేజ్ డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. యూసుఫ్‌గూడలోని శౌర్య కన్వెన్షన్ సెంటర్, పోలీస్ ఇండోర్ గ్రౌండ్స్‌లో జరిగే గ్రాండ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సాయిదుర్గతేజ్18 కార్నేజ్‌ని లాంచ్ చేయనున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ కూడా ముఖ్య అతిథిగా హాజరు కానుండడంతో ఇది మ్యాసీవ్ ఈవెంట్‌గా ప్రేక్షకులను అలరించనుంది.

## ఐకాన్‌స్టార్‌పై బిగ్‌బీ ప్రశంసలు

'పుష్ప-2'లో తన అద్వితీయ నటనతో అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను ఇప్పుడు కేవలం ఇండియానే కాదు ప్రపంచ మొత్తం హాట్‌టాపిక్‌గా మారాడు. పుష్పరాజ్‌గా ఆయన నట విశ్వరూపంకు అందరూ జేజేలు పలుకుతున్నారు. పలువురు




బాలీవుడ్ ప్రముఖులు కూడా ఐకాన్‌స్టార్ నటనను అభినందిస్తున్నారు. పుష్ప-2 సాధిస్తున్న అఖండ విజయంపై స్పందిస్తున్నారు. ఇదిలా ఉండగా బాలీవుడ్ మెగాస్టార్, బిగ్‌బీ అమితాబచ్చన్ ట్విట్టర్ వేదికగా ఐకాన్ స్టార్‌పై ప్రశంసల జల్లులు కురిపించారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల



ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ " మీమ్మల్ని ఎక్కువగా ఇన్‌స్పైయిర్ చేసిన యాక్టర్ ఎవరని యాంకర్ అడిగిన ప్రశ్నకు అల్లు అర్జున్ అమితాబ్ అని సమాధాన మిచ్చాడు. ఆయన సినిమాలు చూసి పెరిగాను. అందుకే ఆయనంటే ఎంతో ఇష్టం. అని అన్నాడు అల్లు అర్జున్. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారడంతో ఆయన వీడియోకు తన స్పందనగా ట్విట్టర్‌లో స్పందించాడు అమితాబ్. ఆయన సోషల్ మీడియా వేదికగా " అల్లు అర్జున్ మీ మాటలు నా హృదయానికి చేరాయి. మీరు నా అర్హతకు మించిన కితాబులు ఇచ్చారు. మేమందరం మీ ప్రతిభ, టాలెంట్‌కు అభిమానులం. ఇక మీరు మమ్ముల్ని ఇంకా ఇన్‌స్పైయిర్ చేయాలి. మీరు ఇలానే విజయాలు సాధిస్తుండాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నాను. అని ట్విట్టర్‌లో స్పందించారు అమితాబ్. ఇక ఈ పోస్ట్ ట్విట్టర్‌లో ట్రెండింగ్‌గా మారటంతో బన్నీ అమితాబ్ పోస్ట్‌కు రిప్లై ఇచ్చాడు. "

## "ఫియర్" ట్రైలర్



హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ఫియర్" మూవీ ట్రైలర్ ను హీరో మాధవన్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. "ఫియర్" ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉందన్న మాధవన్..ట్రైలర్ థ్రిల్ చేసిందని చెప్పారు. "ఫియర్" టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు."ఫియర్" ట్రైలర్ సస్పెన్స్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో ఆద్యంతం ఆకట్టుకుంది. సింధు పాత్రలో వేదిక అద్భుతమైన పర్ ఫార్మెన్స్ చేసింది. సింధును బాల్యం నుంచి వెంటాడుతున్న బూచోడు ఎవరు, ఆమెను ఎందుకు భయపెడుతున్నాడు అనేది ట్రైలర్ లో ఆసక్తి కలిగించింది. ట్రైలర్ చివరలో నాయికను ద్విపాత్రాభినయంలో చూపించడం థ్రిల్ చేసింది. అనూప్ రూబెన్స్ అందించిన బీజీఎం, ఐ ఆండ్రూ విజువల్స్ టాప్ క్వాలిటీతో ఉన్నాయి. సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను చూడబోతున్న ఫీలింగ్ "ఫియర్" ట్రైలర్ క్రియేట్ చేస్తోంది.

## హరికథలో నేనే గొప్ప- రాజేంద్రప్రసాద్

సరికొత్త కంటెంట్ ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్ కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ "హరికథ" అనే మరో సరికొత్త వెబ్ సిరీస్ ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్ గా



ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ "హరికథ" సిరీస్ కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి "హరికథ" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. "హరికథ" సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ - సినిమా ఇండస్ట్రీలో నాది 48 ఏళ్ల నట జీవితం. ఇంత సుదీర్ఘ కాలం నటుడిగా కొనసాగడం సాధారణ విషయం కాదు. ఎంతోమంది హీరోలతో కలిసి నటిస్తూ వస్తున్నాను. ఈ తరం హీరోలతో కూడా నటిస్తున్నాను. నటుడిగా నాకు ఇప్పటికీ "హరికథ" లాంటి గొప్ప స్క్రిప్ట్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సిరీస్ ను చూశాక థియేటర్ లో ఎందుకు రిలీజ్ చేయలేదు అని అడుగుతారు. సినిమా థియేటర్ నుంచి ఇంటికి వచ్చేసింది. అలాంటప్పుడు కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉండాలి. అలాంటి స్ట్రాంగ్ కంటెంట్ ను "హరికథ"లో చూపిస్తున్నాం. ఈ అవకాశం నాకు ఇచ్చిన రైటర్స్, డైరెక్టర్ మ్యాగీకి, మా పీపుల్ మీడియా సంస్థకు, హాట్ స్టార్‌కు థ్యాంక్స్. ఏఎన్నార్, ఎన్టీఆర్ చేయా ల్సిన రోల్‌నాకు దక్కడం సంతోషంగా ఉంది. హరికథలు చెబుతూ జీవితాంతం హరి నామస్మరణ చేసే రంగాచారి పాత్రలో మీకు "హరికథ"లో కనిపిస్తాను.

## వర్క్ అవుట్‌లో ఇస్మార్ట్ బ్యూటీ

వజ్రకాయ అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. తెలుగులో ఈ అమ్మడు సుధీర్ బాబుతో కలిసి నన్ను దోచుకుందువటే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. 2018లో విడుదల అయిన ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. ముఖ్యంగా అందంతోనే కాకుండా నటనతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకుని మంచి నటి అని కితాబు పొందింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ప్రతిభ ఉన్న నటి అంటూ నిరూపించుకున్న నేపథ్యంలో ఈ అమ్మడికి టాలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు దక్కాయి. తెలుగులో ఈ అమ్మడు మొదటి సినిమాతో పాజిటివ్ టాక్ దక్కించుకుని, ఇస్మార్ట్ శంకర్‌తో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాడీ లాంగ్వేజ్‌తో పాటు, డైలాగ్ డెలవరీ భలే ఉంది అంటూ అందరితోనూ మెప్పు పొందింది. ఇక టాలీవుడ్‌లో ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు అని అంతా భావించారు. అయితే ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత కరోనా వల్ల నభా నటేష్‌కి ఎక్కువ ఆఫర్లు దక్కలేదు. దాంతో మళ్లీ డౌన్ అయ్యింది. ఇప్పుడు కాస్త బిజీగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి రచ్చ కంటిన్యూ చేస్తోంది. రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో ఉండే నభా నటేష్ మరోసారి తన అందమైన రూపంతో ఆకట్టుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు ఆహా అనిపించే స్థాయిలో ఈ అమ్మడి యొక్క లుక్ ఉండటంతో టాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడి యొక్క ఫోటోలు వీడియోలు వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఈమె జిమ్‌లో ఉన్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వర్కౌట్ డ్రెస్‌లోనే ఉన్న నభా నటేష్ మిర్రర్ సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. బక్క పలుచని ఈ అమ్మడు సెల్ఫీ భలే అందంగా ఉంది.



## "ది గర్ల్ ఫ్రెండ్" టీజర్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ స్పందిస్తూ - "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ లోని ప్రతి విజువల్ ఆకట్టుకుంది. ఈ మూవీని చూసేందుకు వెయిట్ చేస్తున్నా. 8 ఏళ్ల క్రితం రశ్మికను సెట్ లో కలిశా. ఎన్నో గొప్ప విజయాలు సాధిస్తున్నా రశ్మిక వ్యక్తిగతంగా ఇప్పటికే అంతే హంబుల్ గా ఉంది. నటిగా ఆమెకు "ది గర్ల్ ఫ్రెండ్" మరింత బాధ్యతను ఇచ్చింది. సక్సెస్ ఫుల్ గా రశ్మిక ఆ బాధ్యత వహిస్తుందని ఆశిస్తున్నా. ప్రతి ప్రేక్షకుడినీ కదిలించే మంచి కథను ఈ సినిమాతో డైరెక్టర్ రాహుల్ చూపిస్తాడని నమ్ముతున్నా. "ది గర్ల్ ఫ్రెండ్" టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

## ఆద్యంతం నవ్వుకునేలా '14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో'



అంకిత్ కొయ్య హీరోగా, శ్రియా కొంతం హీరోయిన్‌గా '14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో' అనే చిత్రం రాబోతోంది. శ్రీ సత్య ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద సత్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. ఈ సినిమా నుంచి స్నీక్ పీక్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో.. నిర్మాత సత్య మాట్లాడుతూ.. 'సెన్సిబుల్ మెసెజ్ ఇస్తూనే ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. టీ హబ్‌లో ఈ ప్రొడక్షన్ కంపెనీని స్టార్ట్ చేశాం. కొత్త కంటెంట్‌ను టాలీవుడ్‌కు ఇవ్వాలని అనుకున్నాం. అందుకే ఈ చిత్రాన్ని నిర్మించాం. మా చిత్రానికి పెద్ద వాళ్లు కూడా సపోర్ట్ చేశారు. దీపక్ స్లమ్ డాగ్ మిలియనీర్‌కి పని చేశారు. సింగర్ కార్తీక్ పాట పాడారు. ట్రైలర్ తరువాత మా సినిమాకు మరింత పాజిటివ్ వైబ్ వచ్చింది' అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144